بِسۡمِ اللهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 10

సంచిక : 38

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

18 సెప్టెంబర్ 2025 క్రీ, శ. 18 తబూఖ్ 1404 హి, శ.

25 రబీఉల్ అవ్వల్ 1447 హి,ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تَاۡکُلُوۡۤا اَمۡوَالَکُمۡ بَیۡنَکُمۡ بِالۡبَاطِلِ وَتُدۡلُوۡا بِہَاۤ اِلَی الۡحُکَّامِ لِتَاۡکُلُوۡا فَرِیۡقًا مِّنۡ اَمۡوَالِ النَّاسِ بِالۡاِثۡمِ وَاَنۡتُمۡ تَعۡلَمُوۡنَ

**అనువాదం:** మీ సంపాదననే మోసముతో, అబద్ధములాడి మీలో మీరు ఎదుర్కొని కబళించవలదు. తెలిసి తెలిసి ఇతరుల సంపదలో నుండి కొంత ధనములోని కొంత భాగము తినుటకు మీ దుష్కృత్యములను దాచుటకు అధికారులకు లంచము ఇవ్వవలదు.

**(బఖరహ్:189)**

**ఆ ఆర్తనాధాలు, ఆ రోధనలలో ఎంతటి పదునైన ఖడ్గపు శక్తి దాగి యున్నదో ఇప్పుడు ఆలోచించండి!. హత్య చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న ఉమర్ లాంటి వ్యక్తిని కూడ ఆ శక్తి తనకు తాను అర్పించుకునేలా చేసింది. ఇలాంటి భక్తి పరవశంలో ఖడ్గం, కత్తుల కంటే ఎక్కువగా పనిచేయు మహత్తరమైన శక్తి ఉంటుంది.**

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలాతో ఎంతటి ప్రయోజనం చేకూరిందో చూడండి!. ఒకానొక కాలంలో వీరు విశ్వసించలేదు. నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. ఇందులోని అంతర్యమేమిటో అల్లాహ్‌కు బాగుగా తెలుసు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయునట్టి వ్యక్తి కోసం మరోవైపు అబూజహల్ అన్వేషణ మీద అన్వేషణ మొదలు పెట్టాడు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి ధైర్యశాలి, పరాక్రమ వంతుడు, వీరుడు అని పేరుగాంచియున్నారు. కావున ఇరువురు పరస్పరం సలహాలు సంప్రదింపులు జరుపుకున్న తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయు బాధ్యతను తీసుకున్నారు. ఒప్పందంపై హజ్రత్ ఉమర్ రజి మరియు అబూ జహల్ ఇరువురు సంతకాలు చేశారు. ఒకవేళ ఉమర్ రజి హత్య చేసినచో ఇంత పెద్ద మొత్తంలో నగదు ఇవ్వబడును అని నిర్ణయించుకున్నారు.

అల్లాహు తాలా మహత్యం చూడండి!. ఒకానొక కాలంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయడానికి బయలుదేరినటు వంటి ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు, మరొక సమయంలో ఆ ఉమర్ రజియల్లాహ్ అన్‌హ్‌యే ముసల్మానుడి స్థితిలో వీరమరణం పొందుతారు. అది ఎంతటి విచిత్రమైన కాలమో చూడండి!. ఏది ఏమైన, ఆ సమయంలో తాను హత్య చేస్తాను అని ఒప్పందం కుదుర్చు కున్నాడు. ఆ వ్రాతపూర్వక ఒప్పందం తరువాత హుజూర్ (స)ను వెదకడం కోసం, వారి కదలికలను తెలుసుకోవడం కోసం, ఈ క్రమంలో ఒకవేళ అవకాశం లభించి ఎక్కడైన ఒంటరిగా కనబడినచో చంపివేయడం కోసం ఉమర్ రజి రాత్రింభవళ్ళు తిరిగే వాడు. హుజూర్ (స) ఒంటరిగా ఎక్కడ దొరుకుతారు అని ప్రజలను అడిగేవాడు. అందుకు ప్రజలు అర్ధ రాత్రి గడిచిన తరువాత ఒంటిరిగా ఖాన కాబాకు వెళ్ళి నమాజ్ చేస్తుంటారని సమాధానం ఇచ్చేవారు. ఈ విషయం తెలుసుకున్న తరువాత హజ్రత్ ఉమర్ రజి చాలా సంతోషించారు. అందువలన (ఒకసారి) ఖాన కాబా వద్దకు వెళ్ళి దాక్కునేవాడు. కొంత సమయం తరువాత అడివిలో నుండి **లా ఇలాహా ఇల్లల్లాహు** అనే శబ్ధం దగ్గరికి వస్తున్నట్లుగా, అది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉచ్చరణల శబ్ధమే అని అర్థం చేసుకున్నాడు. ఆ శబ్దాన్ని విన్న తరువాత, అటువైపే వస్తున్నట్లుగా గ్రహించిన హజ్రత్ ఉమర్ రజి ఇంకా చాలా జాగ్రతగా దాచుకున్నాడు. అంతేగాకా హుజూర్ (స) సజ్దా (మోకరిల్లుతున్న సమయం) లో ఉన్నప్పుడు తన ఖడ్గంతో హుజూర్ (స) తలను వారి శుభప్రదమైన శరీరం నుండి నరికి వేరుచేయాలని సంకల్పించుకున్నాడు. హుజూర్ (స) అక్కడికి చేరుకోవడంతోనే నమాజ్ ప్రారంభించారు. ఆ తరువాత జరిగిన పరిణామాలను గూర్చి స్వయముగా హజ్రత్ ఉమర్ రజియే ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దాలో ఎంతగానో ఏడుస్తూ దుఆలు చేసేవారు. అవి నాలో వణుకును పుట్టించాయి. ఈ క్రమంలోనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం **సజదలక రూహీ వ జనానీ** అని దుఆ చేశారు. అనగా ఓ నా సంరక్షకుడా!. నా ఆత్మ మరియు నా మనస్సు కూడ నీ ముందు సష్టాంగం చేస్తున్నాయి అని అర్థం.

**(తదుపరి సంచికలో చదువుము)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

عَنۡ اَبِیۡ ہُرَیۡرَۃَ رَضِیَ اللّٰہُ عَنۡہُ عَنِ النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ قَالَ:اِنَّ الدِّیۡنَ یُسۡرٌ وَلَنۡ یُّشَادَّ الدِّیۡنَ اَحَدٌ اِلَّا غَلَبَہٗ فَسَدِّدُوۡا وَقَارِبُوۡا وَاَبۡشِرُوۡا وَاسۡتَعِیۡنُوۡا بِالۡغَدۡوَۃِ وَالرَّوۡحَۃِ وَشَیۡءٍ مِنَ الدُّلۡجَۃِ

(بخاری کتاب الایمان باب الدین یُسرٌ)

■ హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ధర్మము చాలా సులువైనది. కాని ఎవరైతే ధర్మమును తన ఆధీనంలోకి తీసుకోవాలని, దానిపై విజయాన్ని సాధించాలని ఆశించినచో, అతడు తన ప్రయత్నంలో ఎన్నడు విజయాన్ని సాధించలేడు. అందుకే మధ్య మార్గమును అనుసరించవలెను. సులభమైన మార్గములకు అతి సమీపంలో ఉండుము. ప్రజలకు శుభవార్తను అందించుము. ఉదయం, సాయంత్రం, రాత్రివేళ కొంత భాగాలలో (నవాఫిల్ చదువుతూ) అల్లాహ్ సహాయంను ఆర్జించుము.

**ఏ వ్యక్తి అయితే తన పొరుగు వారికి మరియు బంధుమిత్రులకు శాంతిని చేకూర్చుతాడో, అల్లరులు, రక్తపాతాన్ని సృష్టించకుండా దూరం ఉంటాడో అతడు కూడ ముసల్మానుడు అనబడుతాడు. కాని ఏ వ్యక్తి అయితే ఇందుకు భిన్నముగా వ్యవహరిస్తాడో అతడు రాత్రింభవళ్ళు తనను తాను ముస్లింగా ప్రచారం చేసుకున్న కూడ అతడు ముస్లిమేతరుడే అనబడుతాడు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అల్ హజ్జ్ అధ్యాయపు 79వ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

ప్రతీ మానవుని మొదటి అనుబంధం అల్లాహు తాలా ఉనికితోనే ఏర్పడుతుంది. అందుకే ఏ వ్యక్తి అయితే అల్లావ్ తాలా పట్ల విధేయతను ప్రదర్శిస్తాడో అతడు ముసల్మానుడు అనబడుతాడు. ఎందుకనగా అతడు అల్లాహ్ తాలా ఆదేశాల ముందు తనను తాను పూర్తిగా అంకితం చేసుకుంటాడు. ఇదే ఇస్లాం యొక్క వివరణ మరియు సరైన విశ్లేషణ. మానవుని రెండవ అనుబంధం తన ఉనికి మరియు మానవజాతి పట్ల ఏర్పడుతుంది. కావున ఏ వ్యక్తి అయితే విపత్తుల నుండి, దుష్కృత్యాల నుండి, అపవాదుల నుండి, మోసాల నుండి మరియు దౌర్జన్యాల నుండి అబద్ధం, ద్రోహం, ఈర్ష్య, అసూయల నుండి తనను తాను రక్షించుకుంటాడో అతడు కూడ ముసల్మానుడు అనబడుతాడు. ఎందుకనగా అతడు తన ప్రాణాలను సురక్షితం చేసుకున్నాడు. అదే విధముగా ఏ వ్యక్తి అయితే తన జాతి ప్రజలకు ప్రయోజనాలను చేకూర్చుతాడో అతడు కూడ ముసల్మానుడు అనబడుతాడు. అదే విధముగా ఏ వ్యక్తి అయితే తన పొరుగు వారికి మరియు బంధుమిత్రులకు శాంతిని చేకూర్చుతాడో, అల్లరులు, రక్తపాతాన్ని సృష్టించకుండా దూరం ఉంటాడో అతడు కూడ ముసల్మానుడు అనబడుతాడు. కాని ఏ వ్యక్తి అయితే ఇందుకు భిన్నముగా వ్యవహరిస్తాడో అతడు రాత్రింభవళ్ళు తనను తాను ముస్లింగా ప్రచారం చేసుకున్న కూడ అతడు ముస్లిమేతరుడే అనబడుతాడు. ఎందుకనగా పేరు వలన ఏదేని వస్తువు పరివర్తనం చెందదు. సాధారణముగా మనకు కొన్ని దృశ్యాలు కనిపిస్తుంటాయి. అనగా కొన్ని సార్లు కొంత మంది పిల్లలు తమ చేతులలో ఏమి లేకున్నప్పటికి ఆటలు ఆడుతూ ఇతర పిల్లల చేతిపై చేతులు పెట్టి, ఇదిగో నేను నీకు మామిడి పండ్లు ఇస్తున్నాను నీవు వాటిని తినుము లేదా పైసలు ఇస్తున్నాను తీసుకో అని అంటూ ఉంటారు. వాస్తవానికి వారి చేతిలో ఏమి ఉండదు. పిల్లలు ఆడుతున్న ఈ ఆటలు సరదా కోసం పనికి వస్తుంటాయి. తల్లిదండ్రులు లేదా అన్న దమ్ములు మొ॥ వారు నవ్వుకోవడానికి పనికి వస్తుంటాయి. లేదా ఎవరి చేతులపై తమ చేతులను పెట్టి ఈ ఆటలు ఆడుతారో వారు నవ్వుకోవడానికి, నన్ను ఆట పట్టిస్తున్నారని అర్థం చేసుకోవడానికి పనికి వస్తుంటాయి. కాని ఇలాంటి ఆటల వలన ఎలాంటి నిజమైన ప్రయోజనం చేకూరదు. నీవు ఎవరికైన ప్రపంచపు చక్రవర్తిత్వంను ఇచ్చినట్లుగా ఊహించుకున్న కూడ దాని వలన అతని పరిస్థితులలో ఎలాంటి మార్పు చోటు చేసుకోదు. కాని నిజముగా నీవు ఎవరికైన నగదును ఇచ్చినచో అతడు ఆ నగదుతో ప్రయోజనాన్ని పొందగలడు. విశ్వాస పరిస్థితి కూడ ఇలాగే ఉంటుంది. ఒకవేళ ఎవరైన కేవలం ఇస్లాం పేరుతో ప్రయోజనం పొందాలనుకున్నచో అతడు ప్రపంచానికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేడు. కాని ఎవరైతే ఇస్లాం యొక్క భావాన్ని అర్థం చేసుకోని కొంత మేరకైన ఆచరించుటకు ప్రయత్నించినచో అతడు చాలా పెద్ద మొత్తంలో ప్రయోజనాన్ని పొందగలడు, ఇతరులకు కూడ ప్రయోజనాన్ని చేకూర్చగలడు.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పేజి 109-110, ప్రచురణ ఖాదియాన్ 2010)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

రంజాన్ కు ముందు, యుద్ధాలను ఆధారం చేసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం జీవితంకు సంబంధించిన వివిధ అంశాల ప్రస్తావన కొనసాగుతున్నది. ఈ క్రమంలోనే ఖైబర్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలు వివరించబడుతున్నాయి మరియు నేను ఈ రోజు కూడా అలాగే కొనసాగిస్తాను.

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జఫర్ రజిను చూసినప్పుడు, లేచి నిలబడి, వారిని కౌగిలించుకుని, వారి నుదిటిపై ముద్దుపెట్టి ఇలా అన్నారు. మా అద్‌రీ బి అయ్యిహిమా అనా ఉసర్రు బిఫత్‌హి ఖైబర అమ్ బిఖుదూమి జఅఫరిన్ అనగా "ఖైబర్ విజయం లేక జాఫర్ తిరిగి రావడం అనే రెండు సందర్భాలలో ఏది నాకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందో నాకు ఖచ్చితంగా తెలియదు.

---

ప్రవక్త (స)ఇలా అన్నారు: లైస బిహఖ్ఖి బీ మిన్‌కుం వలహు వ లిఅస్‌హాబిహీ హిజ్‌రతున్ వాహిదతున్ వలకుం అన్‌తుం అహల స్సఫీనతి హిజ్‌రతాని.

"వారు మీ కంటే ఎక్కువ హక్కును కలిగి లేరు. అతడు మరియు అతని సహచరులు ఒకేసారి ప్రస్థానం చేశారు. కానీ మీరు, అంటే, పడవ ప్రయాణం చేసిన (అబిస్సినియాకు వలస వెళ్ళి వచ్చిన) వారు రెండు ప్రస్థానాలు చేశారు.

---

అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌కు బయలుదేరి, అక్కడికి చేరుకున్న తరువాత, హుజూర్ (స) ముహయ్యిసా బిన్ మసూద్ రజి ను ఫిదక్ వైపు పంపుతూ, "వారిని ఇస్లాం వైపుకు ఆహ్వానించండి మరియు మీపై కూడా దాడి జరగవచ్చుని, ఎందుకంటే వారు కూడా అల్లర్లు చేయడంలో, ముస్లింలను ఆందోళనకు గురిచేయడానికి లేదా ముస్లింకు హాని కలిగించడానికి వివిధ మార్గాల్లో పాల్గొంటున్నారు. అందువల్ల, ఖైబర్‌పై దాడి జరిగినట్లే మీపై కూడా దాడి జరగవచ్చును అని హెచ్చరించండి" తెలియజేశారు."

---

బను గిఫార్ తెగకు చెందిన ఒక మహిళ ఇలా చెబుతోంది: "మాలో కొంతమంది స్త్రీలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు వెళ్లి ఇలా అన్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము మీతో పాటు రావాలను కుంటున్నాము', దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌కు బయలు దేరుతున్నప్పుడు. ఆ స్త్రీలు ఇలా అన్నారు: 'మేము గాయపడిన వారిని చూసుకుంటాము మరియు ముస్లింలకు సహాయం చేస్తాము.' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సమాధానమిచ్చారు: 'సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆశీర్వాదాలతో ముందుకు సాగండి. మీరు కూడా రావచ్చు.'

---

ప్రస్తుతం నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. మరియు వారి పరోక్ష జనాజ నమాజ్‌ను కూడ నమాజ్ తరువాత చదివించుతాను. ఇన్షా అల్లాహ్. మొదటి ప్రస్తావన గౌరవనీయులైన మౌలానా ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ సాహిబ్ గారిది. వీరు సదర్ అంజుమాన్ అహ్మదీయ ఖాదియాన్‌కు సదర్‌గా కొనసాగారు. వీరు ఇటీవల రంజాన్ మాసంలో ఎనభై ఏడు సంవత్సరాల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు వసియ్యత్ చేశారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 ఏప్రిల్ 2025, ( 04 షహాదత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

రంజాన్ కు ముందు, యుద్ధాలను ఆధారం చేసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం జీవితంకు సంబంధించిన వివిధ అంశాల ప్రస్తావన కొనసాగుతున్నది. ఈ క్రమంలోనే ఖైబర్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలు వివరించబడుతున్నాయి మరియు నేను ఈ రోజు కూడా అలాగే కొనసాగిస్తాను. ఖైబర్ యొక్క విజయపు ఆనందంతో పాటు, ఆ రోజుల్లోనే, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు మరొక ఆనందకరమైన సందర్భం ఏర్పడింది, అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు: "ఖైబర్ విజయం నాకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందా లేక ఈ సంఘటన ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందా అని నేను చెప్పలేక పోతున్నాను." మరియు ఆ సంఘటన ఏమిటనగా హజ్రత్ జాఫర్ రజి ఇతర వలసదారులతో పాటు ఎబిస్సినియా నుండి తిరిగి రావడం.

మనకు తెలిసినట్లుగా, మక్కా ప్రజల అణచివేత మరియు హింస కారణంగా, కొంతమంది ముస్లింలు అబిస్సినియాకు వలస వెళ్ళారు, వారిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పిన్నాన్న కుమారుడు హజ్రత్ జాఫర్ బిన్ అబీ తాలిబ్ కూడా ఉన్నారు. హుదైబియా ఒప్పందం తరువాత, దైవ ప్రవక్త (స) హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమిరి రజిను నెగస్ రాజు వద్దకు ఒక లేఖతో పంపారు. అందులో ఎబిసినియాలో మిగిలిన ముస్లింలందరినీ మదీనాలో తన వద్దకు పంపమని కోరారు. అందువల్ల, 14 లేదా 15 సంవత్సరాలు తమ ఇళ్లకు దూరంగా నివసించిన తర్వాత, వారు రెండు పడవలలో ప్రయాణించి మదీనా చేరుకున్నారు. కాని దైవ ప్రవక్త (స) ఖైబర్‌కు ప్రయాణించారని తెలుసుకున్నప్పుడు, హుజూర్ (స)ను తొందరగా కలవాలనే కోరికతో, వారు మదీనాలో ఉండటానికి బదులుగా వీలైనంత త్వరగా ఖైబర్ వైపు ఆసక్తిగా బయలు దేరారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జఫర్ రజిను చూసినప్పుడు, లేచి నిలబడి, వారిని కౌగిలించుకుని, వారి నుదిటిపై ముద్దుపెట్టి ఇలా అన్నారు.

**మా అద్‌రీ బి అయ్యిహిమా అనా ఉసర్రు బిఫత్‌హి ఖైబర అమ్ బిఖుదూమి జఅఫరిన్** అనగా "ఖైబర్ విజయం లేక జాఫర్ తిరిగి రావడం అనే రెండు సందర్భాలలో ఏది నాకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందో నాకు ఖచ్చితంగా తెలియదు."

వీరితో పాటు, హజ్రత్ అబూ మూసా అష్‌అరి రజి కూడా తన తెగకు చెందిన 50 మందికి పైగా వ్యక్తులతో మదీనా చేరుకున్నారు. హజ్రత్ అబూ మూసా అష్‌అరి రజి పేరు 'అబ్దుల్లా బిన్ ఖైస్, మరియు అతను అష్‌రీ తెగకు చెందినవాడు. ఆయన తన తెగకు చెందిన కొంతమంది వ్యక్తులతో మక్కాకు వచ్చి, ఇస్లాం స్వీకరించిన తర్వాత, తన తెగకు తిరిగి వెళ్ళాడు. కొంతకాలం తర్వాత, ఆయన తన ఇద్దరు సోదరులతో పాటు, తన తెగకు చెందిన దాదాపు 50 మంది వ్యక్తులతో కలిసి మదీనాకు వలస వెళ్ళడానికి సముద్ర మార్గంలో ప్రయాణించారు. అయితే, ప్రయాణంలో తుఫానుల కారణంగా, వారి పడవ అబిస్సీనియా తీరంలో చిక్కుకుంది. వారు అక్కడ ఉన్నప్పుడు, వారు హజ్రత్ జాఫర్ రజిను కలుసుకుని వారితో స్థిరపడ్డారు. హజ్రత్ జాఫర్ రజి మదీనా వైపు బయలుదేరడానికి సిద్ధమైనప్పుడు, అషారీ తెగకు చెందిన ఈ ముస్లింలు వారితో పాటు బయలు

దేరారు. వారితో పాటు, దౌస్ తెగకు చెందిన కొంతమంది వ్యక్తులు కూడా బయలు చేరారు. వీరిలో హజ్రత్ అబూ హురైరాహ్ రజి, తుఫైల్ బిన్ అమర్‌రజి మరియు అతని సహచరులు ఉన్నారు. అష్ఞా తెగకు చెందిన కొంతమంది కూడా వారితో బయలు దేరారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనాకు వచ్చిన వీరందరికి ఖైబర్ యుద్ధ సంపదలో నుండి కొంత భాగాన్ని ఇచ్చారు. **(సిరాత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూమ్. 8, దార్-ఉల్-ఇస్లాం, పేజీలు. 402-404) (ఉస్ద్ అల్-ఘబా, వాల్యూమ్. 6, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, 2003, పేజీ. 299) (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీత్ 4230) (ఫత్-ఎ-ఖైబర్, నఫీస్ అకాడమీ, పేజీ. 200) (అల్-తబాకత్ అల్-కుబ్రా, వాల్యూమ్. 1, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 265)**

పడవ ప్రయాణికుల ఉన్నత స్థాయికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా నమోదు చేయబడ్డాయి. హజ్రత్ జాఫర్ రజి మరియు వారితో పాటు వచ్చిన ఇతర ముస్లింలు పడవలో ప్రయాణించి మదీనాకు చేరుకున్నారు. దీని ఫలితంగా, వారిని అషాబ్ అల్-సఫినా అనగా పడవ ప్రయాణికులు అని పిలిచేవారు. వారు మదీనాకు చేరుకునే సమయానికి 15 సంవత్సరాలు గడిచిపోయాయి, మరియు ముహాజిర్ ముస్లింలు ఇప్పటికే అనేక యుద్ధాలలో పాల్గొన్నారు. వారికంటే ముందే మదీనాకు వలస వచ్చారు. దీని కారణంగా, వారు ఇతరులకన్నా గొప్పవారనే భావన వారిలో పెరగడం ప్రారంభించినట్లు అనిపించింది. బహుశా పరస్పరం చర్చించు కోవచ్చును. అంటే, ఎబిసినియాకు వలస వెళ్ళిన వారి కంటే దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లంతో మదీనాకు మక్కా నుండి వలస వచ్చిన వారు గొప్పవారిగా భావించుకునేవారు. ఒక సందర్భంలో, హజ్రత్ జాఫర్ రజి భార్య హజ్రత్ అస్మా బింత్ ఉమైస్ గారు, విశ్వాసుల తల్లి హజ్రత్ హఫ్స( రజి)ను సందర్శించడానికి వెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి కూడా అక్కడికే ఉన్నారు. "ఈ మహిళ ఎవరు?" అని అడిగారు. హజ్రత్ హఫ్స రజి, "ఆమె అస్మా బింత్ ఉమైస్" అని బదులిచ్చారు. హజ్రత్ ఉమర్ రజి, "ఆహ్, ఎబిస్సీనియా నుండి వచ్చినవారా!, సముద్రం దాటి ప్రయాణం చేసిన వారా!' అని అడిగారు. అందుకు హజ్రత్ అస్మా రజి, "అవును, నిజమే" అని అన్నారు. దీనితో హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు, "మేము మదీనాకు వలస రావడంలో మీకంటే ముందు ఉన్నాము, అందుకే మేము మీకంటే దైవ ప్రవక్త (స)కు సన్నిహితులమైనాము. ఇది విన్న హజ్రత్ అస్మా రజి దుఃఖంతో మరియు కోపంతో ఇలా అన్నారు, "అల్లాహ్ ప్రమాణం! ఇది ఎప్పటికీ సాధ్యం కాదు! మీరందరూ దైవ ప్రవక్త (స) తోనే ఉన్నారు. మీలో ఆకలితో ఉన్నవారికి వారు (స) భోజనం పెట్టారు, మీ అజ్ఞానులకు వారు (స) మార్గనిర్దేశం చేశారు. కాని మేము మా మాతృభూమికి దూరంగా, విదేశీ, సుదూర మరియు శత్రు దేశంలో ఉన్నాము. మేము వివిధ భయాలు మరియు ప్రమాదాలతో బాధపడుతు జీవించాము. మేము ఈ బాధలన్నింటినీ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) కోసమే భరించాము." ఆమె ఇంకా ఇలా చెప్పింది, "దేవుని ప్రమాణం!, నేను దీని గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగే వరకు ఏమీ తినను. నిజానికి, మీరు మాట్లాడిన విషయాన్నే నేను అడుగుతాను. ఎక్కువ అడుగను మరియు తక్కువ అడుగను. ఆపై ఆమె దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి జరిగిన మొత్తం సంభాషణను వివరించింది. దీనిపై ప్రవక్త (స)ఇలా అన్నారు:

**లైస బిహఖ్ఖి బీ మిన్‌కుం వలహు వ లిఅస్‌హాబిహీ హిజ్‌రతున్ వాహిదతున్ వలకుం అన్‌తుం అహల స్సఫీనతి హిజ్‌రతాని.**

"వారు మీ కంటే ఎక్కువ హక్కును కలిగి లేరు. అతడు మరియు అతని సహచరులు ఒకేసారి ప్రస్థానం చేశారు. కానీ మీరు, అంటే, పడవ ప్రయాణం చేసిన (అబిస్సినియాకు వలస వళ్ళి వచ్చిన) వారు రెండు ప్రస్థానాలు చేశారు.

ఈ విధంగా, దైవ ప్రవక్త (స) ఆమెను ఓదార్చారు. ఫలితముగా ఆమె దుఃఖం దూరమైపోయింది. హజ్రత్ అస్మా రజి ఈ విషయాన్ని విన్న తరువాత, ఆమె తన తోటి వలసదారులతో ఈ అద్భుతమైన మరియు విశిష్టత కల్గిన విషయాన్ని పంచుకుంది. హజ్రత్ అస్మా రజి తరువాత ఇలా అన్నారు. "అబిస్సినియాకు వలస వచ్చిన ప్రజలు గుంపులుగా నా వద్దకు వచ్చారు మరియు నా నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారి శుభప్రదమైన మాటలను ఆసక్తిగా విన్నారు. ఆ మాట తప్ప ప్రపంచంలో మరేదీ వారికి గొప్ప ఆనందాన్ని కలిగించలేదు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క ఈ ప్రకటన కంటే వారికి గౌరవప్రదమైనది ఏమీ లేదు." దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క ఈ మాటలను వినడానికి కొందరు మళ్ళీ మళ్ళీ తిరిగి వచ్చేవారని ఆమె పేర్కొంది.

**(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీస్ 4230-4231)**

ఇక్కడ ఇస్లాంను స్వీకరించి తరువాత అమరవీరుడైన ఎబిస్సినియన్ బానిస గురించి కూడా ప్రస్తావించబడింది.

ఖైబర్ నుండి వచ్చిన ఒక వ్యక్తికి ఎబిస్సినియన్ బానిస అయిన యాసర్ తన యజమాని మందను మేపుతున్నాడని కథనంలో చెప్పబడింది. ఖైబర్ ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో పోరాడటానికి ఆయుధాలు ఎత్తడాన్ని చూసినప్పుడు, అతను ఖైబర్ ప్రజలను, "మీ ఉద్దేశాలు ఏమిటి?" అని అడిగాడు. వారు, "తనను తాను ప్రవక్త అని చెప్పుకునే ఈ వ్యక్తితో మేము పోరాడతాము" అని బదులిచ్చారు. ఆ సమయంలో, ప్రవక్త (స) గురించిన ప్రస్తావన అతని హృదయంలో స్థిరపడింది. అంటే, ప్రవక్త (స) కు ఉన్నత స్థానం ఉందని, తాను ప్రవక్త అని చెప్పుకున్నందున, ఇందులో ఏదో ముఖ్యమైన విషయం ఉందని ఈ ప్రకటన అతని హృదయంలో స్థిరపడింది. తరువాత అతను తన మందను తీసుకొని వాటిని మేపడానికి వెళ్ళాడు. ముస్లింలు అతన్ని తీసుకోని ప్రవక్త (స) వద్దకు తీసుకువచ్చారు.

మరింత వివరాలను అందించే మరొక కథనం ఉన్నది. అందులో బానిస స్వయంగా మేకలను ప్రవక్త (స) వద్దకు తీసుకువచ్చాడు. ప్రవక్త (స) అతనితో మాట్లాడారు. ఆ వ్యక్తి, "మీరు నన్ను దేని వైపుకు పిలుస్తున్నారు?" అని అడిగాడు. అందుకు ప్రవక్త (స) "నేను మిమ్మల్ని ఇస్లాం వైపుకు పిలుస్తున్నాను. అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడని, నేను ఆయన ప్రవక్తను అని, మీరు అల్లాహ్‌ను తప్ప మరెవరినీ ఆరాధించరని సాక్ష్యమివ్వాలి." అని అన్నారు. అప్పుడు ఆ బానిస ఆ వ్యక్తి, "నేను దీనికి సాక్ష్యమిచ్చి అల్లాహ్‌ను విశ్వసిస్తే, నాకు ఏమి లభిస్తుంది?" అని అడిగాడు. అందుకు దైవ ప్రవక్త (స) "మీరు విశ్వసిస్తే, స్వర్గం మీదే అవుతుంది." అని జవాబు ఇచ్చారు. దీనితో, ఆ బానిస ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత ఇలా విన్నవించుకున్నాడు. "ఓ అల్లాహ్ ప్రవక్తా!, నేను నిజంగా నల్లటి రంగు కలిగిన వ్యక్తిని, ఆకర్షణీయం కాని ముఖం కలిగిన వ్యక్తిని. నా నుండి దుర్వాసన వస్తుంది, మరియు నాకు ఎటువంటి సంపద లేదు. ఒకవేళ నేను వీరితో పోరాడుతూ చంపబడినా, నేను స్వర్గంలోకి ప్రవేశిస్తానా?". అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ( "అవును, మీరు స్వర్గంలోకి ప్రవేశిస్తారు." అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అబిస్సినియన్ బానిస "ఓ అల్లాహ్ ప్రవక్తా!, ఈ మేకలు నాకు అప్పగించబడ్డాయి, నేను వాటిని ఏమి చేయాలి?" అని అడిగారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా జవాబిచ్చారు, "సైన్య శిబిర ప్రాంతం నుండి వాటిని బయటకు తీసుకెళ్లి బహిరంగ మైదానంలో వదిలివేయుము. ఖచ్చితంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ తరఫున మీ బాధ్యతను నెరవేరుస్తాడు," అంటే, అవి వాటి గమ్యస్థానానికి చేరుకుంటాయి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యుద్ధ సంపద కోసం యుద్ధాలు చేశారని ఆరోపిస్తుంటారు. మరియు ప్రత్యేకంగా ఈ ఆరోపణ ఖైబర్‌కు సంబంధించి లేవనెత్తబడుతుంది. అంటే, యూదుల సంపదను అన్యాయంగా స్వాధీనం చేసుకోవడానికి ఈ అణిచితవేత జరిగింది అని ఆరోపణలు చేస్తుంటారు. ఒకవేళ ఇదే నిజమైతే, యుద్ధం మధ్యలో శత్రువుల మేకల మంద వస్తుంది. మరొవైపు ఖైబర్‌లో సహచరుల ఆకలితో అలమటించి పోతున్నారు. అంటే వారికి తినడానికి ఏమీ లేకపోవడంతో, చాలా నీరసించి పోయారు. అలాంటి సమయంలో ఈ మేకలు యుద్ధ సంపద కిందికే వస్తాయి కదా! వారు వాటిని ఉపయోగించుకోవచ్చు కదా!. కాని యుద్ధ స్థితిలో కూడా, న్యాసానికి తగిన న్యాయం చేయడానికి మేకలను తిరిగి పంపించాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆదేశించారు. కాబట్టి, అతను తనకు చెప్పినట్లుగానే చేసాడు - మేకలను ఒక గొర్రెల కాపరి ఒకచోట చేర్చి, వాటిని వాటి యజమానికి చేరే వరకు తీసుకెళ్లాడు. ఆ తరువాత ఆ బానిస ముందుకు సాగి యుద్ధంలో పాల్గొన్నాడు. ఈ క్రమంలో బాణం తగిలి అతను హతమయ్యాడు. నిజానికి అతను అప్పటి వరకు ఒక్క సజ్దా కూడ చేయలేదు. అతడు ఇంకా నూతన ముసల్మానుడే. అతడు ఇంకా నమాజ్‌లు కూడ చేయలేదు. ముస్లింలు అతన్ని ఎత్తుకోని సైన్య స్థావరంలోకి తీసుకు వచ్చారు. అతనిని గుడారంలోకి తీసుకువెళ్ళండి అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అనుచరులు అతనిని దైవ ప్రవక్త (స) గారి గుడారంలోకి తీసుకవెళ్ళారు. హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వచ్చారు. అతడు మృతి చెందియున్నాడు. హుజూర్ (స) అతనిని చూస్తూ ఇలా అన్నారు. "అల్లాహ్ నీకు అందమైన మొఖాన్ని ఇచ్చాడు, మీ శరీర దుర్వాసనను, సువాసనగా మార్చాడు మరియు మీ సంపదను పెంచాడు." అతని కోసం ప్రార్థించారు. ఆపై

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ వ్యక్తిని స్వర్గంలోకి చేర్చినాడు అని తెలిపారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ -ఇల్మియా, పేజి. 129) (అత్తబ్ఖాతుల్-కుబ్రా, వాల్యూమ్. 2, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ -ఇల్మియా, పేజి. 82)**

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి కూడా ఈ ఘటనను ఈ క్రింది విధంగా ప్రస్తావించారు: ఖైబర్‌ను ముట్టడించిన రోజుల్లో, ఒక యూద నాయకుడి గొర్రెల కాపరి ఇస్లాంను స్వీకరించాడు. ముస్లిం అయిన తర్వాత, అతను దైవప్రవక్త (స) వద్దకు వెళ్లి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా!, నేను ఇకపై ఈ ప్రజల వద్దకు తిరిగి వెళ్ళను. కానీ నాకు అప్పగించబడిన యూద నాయకుడికి చెందిన ఈ మేకలు నా దగ్గర ఇంకా ఉన్నాయి. నేను వాటిని ఏమి చేయాలి?అని అడిగాడు. అందుకు అల్లాహ్ ప్రవక్తా! (స) ఇలా ఆదేశించారు: 'ఈ మేకలను కోట వైపు తీసుకవెళ్ళి వాటిని అటు వైపు వెళ్ళగొట్టుము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాటిని వాటి యజమానుల వద్దకు తిరిగి తీసుకువెళతాడు.' కావున ఆ వ్యక్తి అలాగే చేశాడు మరియు మేకలు కోట వైపు వెళ్ళాయి, ఆ తర్వాత కోట నివాసులు వాటిని లోపలికి తీసుకెళ్లారు. **(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీ. 327)**

ఖైబర్ సందర్భంలో కొన్ని న్యాయశాస్త్ర సమస్యలకు పరిష్కారం లభించిన ప్రస్తావన కూడ గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఖైబర్ రోజున, పెంపుడు గాడిదల మాంసం తినడం సమంజసం కాదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.

**(సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వా ఖైబర్ హదీస్ 4218)**

సహి బుఖారిలో ఒక కథనము ఇలా గలదు. హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముతాహ్ అనగా తాత్కాలిక వివాహాల ఆచారంను మరియు పెంపుడు గాడిద మాంసం తినడం చట్టవిరుద్ధమని ప్రకటించారు. **(సహి బుఖారి కితాబుల్ జిబాహ్ వ సియ్యద్, బాబ్ లుహూముల్ అహ్మరుల్ నసీయత హదీస్ 5523)**

ఫిదక్ ప్రజలు అల్లాహ్ ప్రవక్తతో శాంతి ఒప్పందం కుదుర్చుకున్న ప్రస్తావన కూడ గలదు. ఫిదక్ అనేది మదీనా నుండి ఆరు రాత్రుల దూరంలో, ఖైబర్ సమీపంలోని ఉన్న ప్రదేశం.

**(ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జావర్ అకాడమీ, కరాచీ, పేజీ 225)**

అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌కు బయలుదేరి, అక్కడికి చేరుకున్న తరువాత, హుజూర్ (స) ముహయ్యిసా బిన్ మసూద్ రజి ను ఫిదక్ వైపు పంపుతూ, "వారిని ఇస్లాం వైపుకు ఆహ్వానించండి మరియు మీపై కూడా దాడి జరగవచ్చుని, ఎందుకంటే వారు కూడా అల్లర్లు చేయడంలో, ముస్లింలను ఆందోళనకు గురిచేయడానికి లేదా ముస్లింకు హాని కలిగించడానికి వివిధ మార్గాల్లో పాల్గొంటున్నారు. అందువల్ల, ఖైబర్‌పై దాడి జరిగినట్లే మీపై కూడా దాడి జరగవచ్చును అని హెచ్చరించండి" తెలియజేశారు." హజ్రత్ ముహయ్యిసాహ్ రజి ఇలా తెలిపారు. నేను ఆ ప్రజల వద్దకు వెళ్లి రెండు రోజులు వారితో ఉన్నాను, కానీ వారు ఈ విషయాన్ని దాట వేస్తూనే ఉన్నారు, అంతేగాకా ఇలా అన్నారు. "ఖైబర్‌లోని 10,000 మంది యుద్ధ వీరులు ఉన్నారు. వారిలో ఆమీర్, యాసిర్, హారిస్ మరియు యూదుల అధిపతి మర్హాబ్ వంటి ప్రముఖ వ్యక్తులున్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఓడించగలరని మేము అనుకోవడం లేదు అనికూడ అన్నారు. హజ్రత్ ముహయ్యిసహ్ రజి ఇలా వివరిస్తున్నారు, "నేను వారి అల్లరి మరియు మొండితనాన్ని గమనించినప్పుడు, నేను అక్కడి నుండి తిరిగి రావాలని అనుకున్నాను." అప్పుడు, ఆ తెగ ప్రజలు ఇలా అన్నారు. మేము మీతో పాటు ఒక బృంధాన్ని పంపుచున్నాము. వారు మా తరుపున శాంతి ఒప్పందపు సందేశాన్ని తీసుకొని వస్తున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ జయించలేరని వారు భావించసాగారు. వారు ఇలా అన్నారు. సరే మంచిది. మేము మా ప్రజలను మీతో పంపుచున్నాము. నిజానికి వారు ఖైబర్‌ను ముసల్మానులు జయించలేరనే ఆలోచిస్తున్నారు. అందుకే వారు మాటను దాటవేస్తున్నారు. అక్కరాని మాటలు మాట్లాడుతున్నారు. పరిస్థితులను తెలుసుకోవడానికి తమ ప్రజలను పంపిస్తామనే అంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడికి కొంత మంది ప్రజలు వచ్చారు. ఆపై " ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఖైబర్‌కు చెందిన నాయిమ్ అనే కోటను జయించారు "అని తెలిపారు. అప్పుడు ఫిదక్ ప్రజలు భయపడి, తమ నాయకులలో ఒక నాయకునికి ఒక బృంధాన్ని అప్పగించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపించారు. ఆ నాయకుని పేరు నూన్ బిన్ యూషాఅ. ఈ ప్రతినిధి బృందం ప్రవక్త (స) ముందు హాజరై, "తమను క్షమించమని, తాము తమ సామాగ్రిని, సంపదను తీసుకోని ఫిదక్ నుండి వెళ్ళిపోతామని , ఇందుకు అనుమతించండి అని అభ్యర్థించారు. అందుకు దైవ ప్రవక్త (స) వారి అభ్యర్ధనను అంగీకరించారు. ఒక కథనం ప్రకారం, ఈ ప్రజలు తమ భూభాగంలో సగం తమకే అప్పగించాలని, మిగిలిన సగం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తీసుకోవచ్చునే షరతుపై సయోధ్య కోరినట్లు కూడా నమోదు చేయబడింది. అలా ఈ ప్రాంతం ఎటువంటి యుద్ధం లేకుండా జయించబడింది. కావున ఈ సంపదను ఫే సంపద అని పిలుస్తారు. ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చెందుతుంది. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఫిదక్ నుండి వచ్చే ఆదాయంను ఖర్చు చేసేవారు.

**(సుబులుల్-హుదా, వాల్యూమ్. 5, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ ఇల్మియా, పేజీ. 138) (సీరతుల్ హలబియా, వాల్యూమ్. 3, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ -ఇల్మియా, పేజీ. 74)**

ఖైబర్‌లో యుద్ధ సంపద మరియు దాని పంపిణీ గురించి, ఒక కథనం ఉంది. హజ్రత్ అబూ హురైరాహ్ రజి ఇలా చెబుతున్నారు, "మేము అల్లాహ్ ప్రవక్తతో కలిసి ఖైబర్ వైపు వెళ్ళాము మరియు యుద్ధ సంపదలో బంగారం గాని, వెండిగాని లేదు. కేవలం మేము ఒంటెలు, పశువులు మరియు తోటలను మాత్రమే సంపాదించాము." సంపదలో డబ్బు, బట్టలు మరియు ఇతర వస్తువులు ఉన్నాయని మరొక కథనం నమోదు చేసింది. కొన్ని కోటలలో నుండి లభించిన సంపద వివరాలు ఇలా ఉన్నాయి. 1,000 ఈటెలు, 400 కత్తులు మరియు 500 విల్లులు. బుషైర్ బిన్ యస్సార్ రజి ఇలా ఉల్లేఖించారు. "ఖైబర్ యుద్ధ సంపదను అల్లాహ్ ప్రవక్త 36 భాగాలుగా విభజించారు. వాటిలో సగం - అంటే 18 భాగాలు ముస్లింల కొరకు భద్రపరచబడ్డాయి మరియు ప్రతి భాగంలో మరో 100 విభాగాలు ఉన్నాయి, అంటే మొత్తం 1800 విభాగాలు ఉన్నాయి" అన్నమాట. దైవ ప్రవక్త (స) కూడా వాటాలో ఒక భాగాన్ని కలిగి ఉన్నారు, అంటే దైవ ప్రవక్త (స) కూడ ఇతరుల వలే కేవలం ఒక వాటానే పొందారు. ఒక కథనం ప్రకారం, అశ్వికదళం మూడు వాటాలను మరియు పదాతిదళం ఒక్కొక్క వాటాను నిర్ణయించారు. ఆ తరువాత దైవ ప్రవక్త (స) మిగిలిన సగ భాగంను ముస్లింలు ఎదుర్కొనే భవిష్యత్తు అవసరాలు, పరిస్థితులు లేదా అత్యవసర పరిస్థితుల కోసం దాచి పెట్టారు. ఇది రిజర్వ్ ఫండ్‌లోకి పోయింది మరియు ఇవి వాతిహ్, కుతైబా మరియు సలాలిమ్ కోటలకు సంబంధించిన ఆస్తులు మరియు సంపదలు. **(సహీ-బుఖారీ, కితాబుల్ ముఘాజీ, హదీసులు 4228) ( సునన్ అబూ దావూద్, హదీసులు 3012 మరియు 3014) (సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ ఇల్మియా, పేజీ. 141)( ఫత్-ఎ-ఖైబార్, నఫీస్ అకాడమీ, పేజీ. 188)**

ఒక కథనం ప్రకారం, కుతైబా నుండి వచ్చిన వాటాలలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో 5వ భాగం, దైవ ప్రవక్త (స) ఒక వాటాతో పాటు వారి బంధువులు, హుజూర్ (స) శ్రీమతులు, అనాథలు మరియు పేదలు కూడా వాటాలు తీశారు. అదే విధముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మరియు ఫిదక్ ప్రజల మధ్య రాయబారులుగా పనిచేసిన వారికి కూడ వాటాలు ఉన్నాయి, వారిలో ముహయ్యిసా బిన్ మసూద్ రజి ఒకరు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి 30 వస్క్ బార్లీ మరియు 30 వస్క్ ఖర్జూరం ఇచ్చారు. ఒక వస్క్ 60 సా'ఆలకు సమానం మరియు ఒక సా'ఆ దాదాపు 2.5 కిలోలు. సుమారు అంచనా ప్రకారం, ఇది 4500 కిలోల బార్లీ మరియు 4500 కిలోల ఖర్జూరం అవుతుంది. ఖైబర్ నుండి పొందిన యుద్ధ సంపద సాధారణంగా హుదైబియా ఒప్పందం సమయంలో అక్కడ ఉన్న వ్యక్తులలో మాత్రమే పంపిణీ చేశారు. మినహాయింపుగా, హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా బిన్ అమర్ రజికు వాటా మంజూరు చేయబడింది. అదేవిధంగా, అబిస్సినియా నుండి తిరిగి వచ్చిన వలసదారులైన హజ్రత్ అబూ హురైరాహ్ రజి మరియు మరికొంతమందికి కూడా వాటా ఇవ్వబడింది. ఒక కథనం ప్రకారం, 5వ భాగంతో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయుధాలు మరియు బట్టలు మొదలైనవి కొనుగోలు చేసి తమ కుటుంబ సభ్యులకు మరియు బను ముత్తలిబ్‌కు కూడా ఇచ్చేవారని ప్రస్తావించబడింది. వారికి చెందిన అనాథలు, మహిళలు మరియు పేదలకు కూడ ఇచ్చేవారు. ఇబ్న్ ఇషాక్ రాశారు, పంపిణీని పర్యవేక్షించడానికి నియమించబడిన వ్యక్తులు బను సలామా తెగకు చెందిన జబ్బార్ బిన్ సఖ్ర్ అన్సారీ రజి మరియు బను నజ్జర్ కు చెందిన జైద్ బిన్ సాబిత్ రజి. వారు వాటాలను రూపొందించి తదనుగుణంగా పంపిణీ చేశారు. యుద్ధ సంపదను సేకరించమని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆదేశించారని, అందువల్ల

వాటిని సేకరించారని ఇబ్న్ సాద్ రాశారు. పంపిణీని పర్యవేక్షించడానికి ఫర్వా బిన్ బయాజి రజిను నియమించారు మరియు లెక్కలు చూసుకోవడానికి హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజిను నియమించారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ ముగఫ్ఫల్ రజి ఇలా ఉల్లేఖించారు, "నాకు ఒక చిన్న సంచి దొరికింది (ఒక కథనంలో ఈ సంచి కొవ్వుతో నిండి ఉందని చెప్పబడింది) నేను దీన్ని ఎవరికీ ఇవ్వనని నాలో నేను అనుకున్నాను. నేను దైవ ప్రవక్త (స) దగ్గరకు వెళ్ళాను కానీ సిగ్గుగా అనిపించింది, కాబట్టి నేను దానిని నా చంక కింద ఉంచి, నా సహచరులు ఉన్న చోటికి వెళ్లి దాచాను. దారిలో, యుద్ధ సంపదను పర్యవేక్షించడానికి నియమించబడిన వ్యక్తిని కలిశాను. అతను దాని ఒక మూలను పట్టుకుని, 'దీన్ని ఇక్కడికి తీసుకురండి. మేము దానిని పంచుతాము' అని అన్నాడు. నేను, 'ఖచ్చితంగా అలా చేయను! దేవుని ప్రమాణం! , నేను దీన్ని మీకు ఎప్పటికీ ఇవ్వను' అని అన్నాను. అప్పుడు అతను నా నుండి సంచిని లాక్కోవడం ప్రారంభించాడు. దైవ ప్రవక్త (స) దీనిని చూస్తూ నవ్వడం ప్రారంభించాడు. యుద్ధ సంపదను పర్యవేక్షించే వ్యక్తితో హుజూర్ (స): 'అతన్ని వదిలేయండి' అని చెప్పాడు, కాబట్టి అతను నన్ను వెళ్ళనిచ్చాడు. ఆ తరువాత, నేను నా వస్తువులను తీసుకొని నా సహచరుల వద్దకు వెళ్ళాను. తరువాత మేము దాని నుండి తిన్నాము." దైవ ప్రవక్త (స) తన సహచరుల పట్ల చూపిన దయ ఇది . సరే మంచిది. అతడు తీసుకున్నచో తీసుకోనివ్వండి అని అన్నారు.

ఇబ్న్ ఇషాక్ కథనం ప్రకారం ఇలా గలదు. ప్రవక్త (స) పెంపుడు కోళ్లను మరియు ఇతర జంతువులను ఇబ్న్ లుఖైమ్‌కు ఇచ్చాడు. అంటే, అక్కడ ఉన్న ప్రతిదాన్ని పంచారు. ఖైబర్ యుద్ధంలో పాల్గొన్న మహిళలకు కూడా వాటా ఇవ్వబడింది. ఖైబర్ యుద్ధంలో, కొంతమంది ముస్లిం మహిళలు కూడా భాగమయ్యారని ఇబ్న్ ఇషాక్ రాశారు. యుద్ధం చేయకుండానే లభించిన యుద్ధ సంపదలో దైవ ప్రవక్త (స) వారికి వాటా ఇచ్చారు, కానీ యుద్ధం జరిగిన తర్వాత లభించిన యుద్ధ సంపదలో వారికి వాటా ఇవ్వబడలేదు. బను గిఫార్ తెగకు చెందిన ఒక మహిళ ఇలా చెబుతోంది: "మాలో కొంతమంది స్త్రీలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు వెళ్లి ఇలా అన్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము మీతో పాటు రావాలను కుంటున్నాము', దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌కు బయలు దేరుతున్నప్పుడు. ఆ స్త్రీలు ఇలా అన్నారు: 'మేము గాయపడిన వారిని చూసుకుంటాము మరియు ముస్లింలకు సహాయం చేస్తాము.' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సమాధానమిచ్చారు: 'సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆశీర్వాదాలతో ముందుకు సాగండి. మీరు కూడా రావచ్చు.' ఆ విధంగా, మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో వెళ్ళాము. ఖైబర్‌లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విజయం సాధించినప్పుడు, యుద్ధ సంపదలో నుండి కూడా మాకు మంజూరు చేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒక హారాన్ని తీసుకొని నా మెడలో వేశారు." కథకుడు ఇలా అంటున్నాడు: "దేవుని ప్రమాణం! ఆ హారము ఎల్లప్పుడూ నా మెడలో ఉన్నది. నేను దానిని ఒక్క క్షణం కూడా తీయలేదు. " ఆ హారాన్ని తనతో పాటు పాతిపెట్టాలని మరియు దైవ ప్రవక్త సల్లం కట్టిన ముడిని ఎవరూ విప్పకూడదని ఆ మహిళా సహచరురాలు తన వీలునామాలో రాసింది. బను గిఫార్ తెగకు చెందిన ఈ మహిళ పేరు ఉమయ్యా బింత్ ఖైస్ అబూ సాల్తగా నమోదు చేయబడింది.

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉనైసా రజి ఇలా వివరించారు: "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఖైబర్‌కు వెళ్ళాను. నా భార్య కూడా నాతో ఉంది మరియు ఆమె గర్భవతి. ఈ ప్రయాణంలో మాకు బిడ్డ పుట్టింది. నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేసినప్పుడు, హుజూర్ (స) ఇలా అన్నారు: 'కొన్ని ఖర్జూరపు గింజలను నీటిలో వేసి, అవి పూర్తిగా నానబెట్టిన తర్వాత, ఆమెకు త్రాగడానికి ఇవ్వండి.' (అంటే, నీటిలో నానబెట్టిన ఖర్జూరపు గింజల సారాన్ని త్రాగడానికి). చెప్పినట్లుగానే నేను చేసాను, దాని ఫలితంగా ఆమెకు ప్రసవ సమయంలో సంభవించే ఎటువంటి నొప్పి లేదా బలహీనత కలగలేదు. ఖైబర్‌ను జయించినప్పుడు, వారికి యుద్ధ సంపదలో నుండి వాట లభించలేదు, కానీ మహిళలకు ఫై సంపదలో నుండి వాటా లభించింది, అంటే ఫిదక్ వద్ద లభించిన యుద్ధ సంపద నుండి. నా భార్యకు వాటా లభించింది, మరియు ఈ ప్రయాణంలో జన్మించిన నా బిడ్డకు కూడా వాటా లభించింది." **(సుబులుల్ హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ ఇల్మియా, పేజీలు. 141-144) (అత్తబ్కాతుల్ కుబ్రా, వాల్యూమ్. 1, పేజీలు. 265 మరియు వాల్యూమ్. 8, పేజీలు. 227-228, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ ఇల్మియా,) ( లుగతుల్-హదీస్, వాల్యూమ్. 2, నుమాని కుతుబ్ ఖానా, పేజీలు. 648 మరియు వాల్యూమ్. 4, పేజీలు. 487)**

తౌరాత్ గ్రంథ పత్రాలను యూదులకు తిరిగి ఇవ్వడం గురించి కూడా ప్రస్తావన ఉంది. వివిధ కోటల నుండి యుద్ధ సంపదను సేకరించినప్పుడు, తౌరాత్‌కు చెందిన కొన్ని చర్మ పత్రాలు కూడా లభించాయి. యూదులు వాటిని తమకు తిరిగి ఇవ్వగలరా అని దైవ ప్రవక్త (స)ను కోరారు, కాబట్టి దైవ ప్రవక్త (స) తౌరాత్ వ్రాయబడిన ఆ చర్మ పత్రాలను సురక్షితంగా తిరిగి ఇవ్వాలని ఆదేశించారు. **(సీరత్ హలబియా, సంపుటి 3, పేజి 62, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)** వ్రాయబడి ఉన్నటు వంటి తౌరాత్ ప్రతులను తిరిగి వారికి అప్పగించడం జరిగింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మత సామరస్యం మరియు ఇతరుల మతల వారి మనో భావాల పట్ల చాలా గౌరవం ఉన్నందునే, వారికి సురక్షితంగా తౌరాత్‌ను తిరిగి ఇవ్వాలని ఆదేశించారు. అంతేగాని కాల్చి వేయాలని చెప్పలేదు. నేటి పరిస్థితిలో ముస్లింల పట్ల శత్రుత్వం కారణంగా ప్రజలు ఖురాన్‌ను తగలబెడుతున్నారు. కాని హుజూర్ (స) వారి పత్రాలను భద్రంగా దాచి తిరిగి వారికి ఇవ్వాలని ఆదేశించారు. ఖైబర్ నుండి తిరిగి వచ్చిన తరువాత వాదిఉల్-ఖురా యుద్ధం గురించి ప్రస్తావించబడింది. ఖైబర్‌ను జయించిన తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని రోజులు అక్కడే ఉన్నారు. హుజూర్ (స) ముస్లిం సైన్యంతో పాటు ఇంటికి తిరిగి బయలుదేరిన క్రమంలో మార్గ మధ్యలో వాది ఉల్-ఖురాలో కొంతమంది యూదులతో పోరాటం జరిగింది. ఇది తేమా మరియు ఖైబర్ మధ్య అనేక స్థావరాలను కలిగి ఉన్న లోయ పేరు. పురాతన కాలంలో, ఆద్ మరియు సమూద్ ప్రజలు ఇక్కడ నివసించారు. ఇవి పవిత్ర ఖురాన్‌లో ప్రస్తావించబడిన రెండు తెగలు. ఈ తెగలు ఇక్కడ నివసిస్తున్నాయి. ఇస్లాంకు ముందు, యూదులు ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. వారు వ్యవసాయం మరియు నీటిపారుదలలో పురోగతి సాధించారు మరియు ఇది యూదులకు కేంద్రంగా మారింది. **(సిరాతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, షుబ్లి, వాల్యూమ్. 1, మక్తబత్-ఉల్-రహమానియా, పేజీ. 288)**

ఈ సందర్భంగా, హజ్రత్ అబూ హురైరాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా వివరిస్తున్నారు: "మేము ఖైబర్‌ను జయించాము. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వాదిఉల్ ఖురాకు వచ్చాము. హుజూర్ (స)తో పాటు మిదాం అనే హుజూర్ (స) గారి బానిస ఉన్నాడు. అతన్ని బనూ జిబాబ్ తెగకు చెందిన ఒక వ్యక్తి హుజూర్ (స)కు బహుమతిగా ఇచ్చాడు. ఆ సమయంలో, అతడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి అంభారిని ఒంటె నుండి దింపుచున్నాడు. ఒక తెలియని వ్యక్తి వేసిన బాణం వచ్చి అతనికి తాకింది, దాని ఫలితంగా అతడు మరణించాడు. అతడు బలిదానం పొందినందుకు అతడు ధన్యుడని ప్రజలు చెప్పడం ప్రారంభించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సమాధానమిచ్చారు: 'లేదు! నా ప్రాణం అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! ఆ వ్యక్తి ఖైబర్ యుద్ధ సంపదను పంపిణి చేయడానికి ముందు అందులో నుండి తీసుకున్న దుప్పటి అతని మెడలో అగ్ని గా మారి, అతన్ని కాల్చుతున్నది. అంటే, యుద్ధ సంపద సేకరించేటప్పుడు ఆయన ఆ వస్త్రాన్ని దొంగిలించాడు. మరో వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఈ ప్రమాదకరమైన ప్రకటన విన్నప్పుడు అనగా అతడు ఆ వస్త్రాన్ని దొంగలించడం వలన నరకాగ్నికి వెళుతున్నాడని గ్రహించి, అతడు కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒకటి లేదా రెండు షూ లేస్‌లను తీసుకువచ్చి ఇలా అన్నాడు: 'వీటిని నేను తీసుకున్నాను. నేను కూడా వాటిని పంపకాణికి ముందే తీసుకున్నాను. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సమాధాన మిచ్చారు: 'ఇది ఒక షూ లేస్ అయినా లేదా రెండు అయినా, అవి ఎవరినైనా అగ్నిలోకి తీసుకెళ్లడానికి కారణమవుతాయి'''

**(సహీ-బుఖారీ, కితాబుల్-మఘాజీ, హదీస్ 4234)**

ఏదైనా చిన్నపాటి వస్తువును దొంగిలించినా కూడ, అది ఆ వ్యక్తి శిక్షించబడుటకు కారణంగా మారుతుంది. ఏది ఏమైనప్పటికి ఈ యుద్ధం గురించి మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అక్కడి యూదులతో చేయబడే యుద్ధానికి సహచరుల వరుసలను ఏర్పాటు చేశారు. హుజూర్ (స) ఒక జెండాను హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజికు, ఒకటి హజ్రత్ హుబాబ్ బిన్ అల్-ముంజిర్ రజికు, ఒకటి హజ్రత్ సహల్ బిన్ హునైఫా రజికు మరియు మరొకటి హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజికు ఇచ్చారు. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యూదులను ఇస్లాం స్వీకరించమని ఆహ్వానించారు. ఒకవేళ వారు ఇస్లాంను స్వీకరిస్తే, వారు తమ ప్రాణాలను మరియు సంపదను కాపాడుకుంటారని మరియు వారి విషయం అల్లాహ్‌కు అప్పగించబడుతుందని వారికి తెలియజేశారు. అయితే, యూదులు దీనిని తిరస్కరించి

యుద్ధానికి సిద్ధం కావడం ప్రారంభించారు. ఒక యూదుడు వ్యక్తిగత పోరాటానికి ముందుకు వచ్చి హజ్రత్ జుబైర్ రజి చేత చంపబడ్డాడు. తరువాత మరొక యూదు వ్యక్తి ముందుకు అడుగుపెట్టగా హజ్రత్ అలీ రజి అతనిని చంపాడు. మరొకరు ముందుకు అడుగుపెట్టగా హజ్రత్ అబూ దుజనా రజి అతనిని చంపాడు. రాత్రి పొద్దుపోయే వరకు యుద్ధం కొనసాగింది మరియు మొత్తం 11 మంది యూద పురుషులు చంపబడ్డారు. మరుసటి రోజు సూర్యుడు ఉదయించే లోపు యూదులు లొంగిపోయారు, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖురా లోయను జయించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యూదుల సంపదను ప్రవక్తకు యుద్ధ సంపదగా ఇచ్చాడు మరియు ముస్లింలు దాని నుండి చాలా సంపద మరియు ఆహార పదార్థాలు లభించాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఖురా లోయలోనే ముస్లింల మధ్య యుద్ధ సంపదను పంచిపెట్టారు. భూములు మరియు తోటలను యూదుల చేతుల్లోకి అప్పగించి, ఖైబర్ యూదులను వారి భూములకు సంరక్షకులుగా నియమించినట్లే, వారిని కూడ వాటికి సంరక్షకులుగా చేస్తూ, "మీరు వీటిని మీ వద్ద ఉంచుకోండి. వీటి ద్వారా సంపాదించండి. ఆ సంపాదనలలో సరైన వాటా ఇవ్వండి" అని చెప్పారు. అల్లామా బలాజరి ఇలా తెలిపాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ అమర్ బిన్ సయీద్ బిన్ ఆస్ రజిను ఖురా లోయకు గవర్నర్‌గా నియమించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖురా లోయలో నాలుగు రోజులు బస చేసి, ఆ తరువాత మదీనాకు తిరిగి వచ్చారు.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ ఇల్మియా, పేజీ. 149) (అస్సిరాతుల్ హలబియా, వాల్యూమ్. 3, బీరుట్, లెబనాన్: దారుల్ కుతుబుల్ -ఇల్మియా, పేజీ. 86) (లు'లు ఉల్-మక్నూన్, వాల్యూమ్. 3, దార్-ఉల్-ఇస్లాం, పేజీ. 465)**

దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను తదుపరి ప్రసంగంలో ప్రస్తావించెదను. ప్రస్తుతం నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. మరియు వారి పరోక్ష జనాజ నమాజ్‌ను కూడ నమాజ్ తరువాత చదివించుతాను. ఇన్షా అల్లాహ్.

మొదటి ప్రస్తావన గౌరవనీయులైన మౌలానా ముహమ్మద్ కరీమొద్దీన్ షాహిద్ సాహిబ్ గారిది. వీరు సదర్ అంజుమాన్ అహ్మదీయ ఖాదియాన్‌కు సదర్‌గా కొనసాగారు. వీరు ఇటీవల రంజాన్ మాసంలో ఎనభై ఏడు సంవత్సరాల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు వసియ్యత్ చేశారు. వీరి తండ్రి గారు బైఅత్ చేసి అహ్మదీయ జమాత్‌లో చేరాడు మరియు వీరి తండ్రిగారు వివిధ ప్రదేశాలలో వివిధ ప్రైవేట్ ఉద్యోగాలలో పనిచేశాడు. వీరు గ్రామాలలో నివసించేవారు. అక్కడ తగినంత విద్యా సౌకర్యాలు ఉండేవి కావు. అందువల్ల, హైదరాబాద్‌లోని చింతకుంట గ్రామానికి చెందిన సేఠ్ ముహమ్మద్ మోహినోద్దీన్ సాహిబ్ గారు. పై చదువుల కోసం కరీమొద్దీన్ గారిని ఖాదియాన్‌కు పంపారు. వీరు 1954లో, విద్యనభ్యసించుటకు మదర్సా అహ్మదీయలో చేరారు మరియు 1957లో పట్టభద్రుడయ్యారు. ఆ తర్వాత వీరు మౌల్వీ ఫాజిల్ పరీక్షకు సిద్ధమై, 1960లో చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఉత్తీర్ణుడయ్యారు. తరువాత, ఆపై చదువుల కోసం రబ్వా వెళ్ళారు. అక్కడి జామియా అహ్మదియ్యలో రెండు సంవత్సరాలు చదువుకున్నారు మరియు షాహిద్ డిగ్రీని పొందారు. ఆ విధంగా, వీరు భారతదేశం నుండి షాహిద్ డిగ్రీని పొందిన మొదటి మిషనరీగా నిలిచారు. ఖాదియాన్‌లో వారికి అనేక సేవ అవకాశాలు లభించాయి మరియు ఆ కాలంలో, వీరు సదర్ అంజుమాన్ అహ్మదియ్య ఖాదియాన్‌లో ధార్మిక విద్యావేత్త సభ్యుడిగా నియమించబడ్డారు మరియు 2021 వరకు అంజుమాన్ సభ్యుడిగా పనిచేశారు. అదే విధముగా వీరు అదనపు నజీమ్ ఇర్షాద్ వక్ఫ్ జాదిద్ బైరూన్‌గా, సదర్ ఉమమీగా, సదర్ మజ్లిస్ వక్ఫ్-ఎ-జాదిద్‌గా కూడా పనిచేశారు. అదే విధముగా వీరు జామియా అహ్మదియ్య ప్రిన్సిపాల్‌గా రెండుసార్లు పనిచేశారు. దారుల్ ఖజాలో ఖజా బోర్డు మరియు సదర్ మజ్లిస్ కర్పుర్దాజ్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. 2021లో, నేను ఆయనను సదర్ సదర్ అంజుమాన్ అహ్మదియ్య ఖాదియాన్‌గా నియమించాను మరియు వీరు మృతి చెందే వరకు ఈ స్థాయిలోనే సేవ చేస్తూనే ఉన్నారు.

ఖాదియాన్‌కు చెందిన నజీర్-ఎ-అ'లా అయిన ఇనామ్ ఘౌరి సాహిబ్ ఇలా తెలిపారు. మృతుడు ఎంతో సాధారణమైన మరియు చాలా పొదుపుతో జీవించే మానవుడు. ఇది నిజమే. ఎందుకంటే నేను కూడా వారి జీవనశైలిని చూశాను. జమాత్ నుండి లభించే భత్యంతోనే ఎంతో గౌరవముగా జీవించేవారు. అప్పు చేసి జీవించడాన్ని తీవ్రముగా అయిష్టపడేవారు. అందమైన చేతిరాత, అద్భుతమైన లేఖన నైపుణ్యం కలిగి ఉన్నారు. కంప్యూటర్ ఆధారిత టైప్‌సెట్టింగ్ ప్రారంభమయ్యే వరకు, బదర్ వార్తాపత్రిక మరియు వివిధ జమాత్ పుస్తకాలు మరియు ప్రచురణలకు లేఖనం చేయు భాగ్యమును పొందారు. వారు ఒక అద్భుతమైన వక్త, రచయిత కూడా, మరియు జల్సా ఖాదియాన్ మరియు ఇతర జమాత్ కార్యక్రమాలు మరియు తర్బియత్ సెషన్‌లలో ప్రసంగాలు చేసే అవకాశం వారికి లభించేది. చాలా కాలం పాటు, ఖాదియాన్ నుండి ఎంటిఏలో ప్రత్యక్ష ప్రసారం అయ్యే రహ్-ఎ-హుదా కార్యక్రమంలో ప్రశ్నలకు సమాధానం ఇచ్చే అవకాశం కూడా వారికి దక్కినది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నప్పటికి, బలహీనంగా మారినప్పటికీ, వారు తమ విధులను చాలా పట్టుదలతో నెరవేర్చుతుండేవారు. వారి ఉదాహరణ నిజంగా ప్రశంసనీయం. వారు 2024లో ఖాదియాన్ జల్సాకు కూడా అధ్యక్షత వహించారు, అనారోగ్యం మరియు బలహీనంగా ఉన్నప్పటికీ, వారు అపారమైన ధైర్యాన్ని ప్రదర్శిస్తూ మూడు రోజుల కార్యక్రమానికి అధ్యక్షత వహించారు మరియు జల్సాను ప్రారంభించారు. అదేవిధంగా, వారు గత కార్యనిర్వాహక సభ (షురా)కు కూడా అధ్యక్షత వహించారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి అరవై రెండు సంవత్సరాలు జమాత్‌కు సేవ చేసే అవకాశాన్ని ప్రసాదించాడు. తన జీవితపు చివరి రోజుల్లో, తాను రంజాన్ మాసంలో జన్మించాను. కాని మరణం కూడ రంజాన్ మాసంలోనే వస్తుందా లేదా చూడాలి అని తన కుటుంబ సభ్యులతో అనేవారు. చివరికి వారు పవిత్ర రంజాన్ మాసపు 27వ రోజున మృతి చెందారు.

నేను చెప్పినట్లుగా, చాలా కష్టపడి పనిచేసే మరియు వినయపూర్వకమైన వ్యక్తిత్వం గలవారు. ఇతరులపై భారం పడకుండా, ఎల్లప్పుడూ తన పనిని స్వయంగా తానే చేసుకునేందుకు ప్రయత్నించేవారు. పైగా తన వ్యక్తిగత పనులను కూడా స్వయంగా చేసుకునేవారు. వారు ఒక ఆచరణాత్మక ధార్మిక పండితుడు. తాను చేసిన జీవిత అంకితపు వాగ్దానమును వారు నెరవేర్చే హక్కును కూడ చెల్లించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి స్థాయిని పెంచుగాకా!. వారి మొదటి వివాహం ఇక్బాల్ బేగం సాహిబాతో జరిగింది. వారికి ఇద్దరు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె మరణించిన తర్వాత, వారు తిరిగి వివాహం చేసుకున్నారు. ఆయన పిల్లలు, కుమార్తెలు మరియు అల్లుళ్ళు అందరికీ ధార్మిక సేవ చేసే అవకాశం లభిస్తుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి భావి తరాల వారికి కూడ ధార్మిక సేవ పట్ల మక్కువను పెంపొందించు గాకా!.

రెండవ ప్రస్తావన అబ్దుల్ రషీద్ యాహ్యా సాహిబ్ గారిది. వీరు కెనడాలో ఖజా బోర్డు అధ్యక్షుడిగా పనిచేశారు. గత కొన్ని రోజుల క్రితమే వీరు పదవీ విరమణ పొందారు. ఇటీవల డెబ్బై ఐదు సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు కూడా ఒక మూసీయే. వారి తండ్రి, మౌలానా సనావుల్లా అమృత్సరి, మౌలానా అబుల్ అ'లా మౌదుడి, మరియు మౌలానా ముహమ్మద్ అలీ సాహిబ్ ఎం.ఏ లతో సుదీర్ఘ చర్చలు, పరిశోధనలు మరియు వాదనలు జరిపిన తర్వాత, పూర్తి సత్యమును తెలుసుకొని 1945లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి చేతుల మీదుగా బైఅత్ చేశారు. వారు తన మొత్తం గ్రామంలో ఏకైక అహ్మదీ, మరియు మతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ, గ్రామస్తులు వారిని చాలా గౌరవించేవారు. రబ్వాలోని తాలిమ్-ఉల్-ఇస్లాం కళాశాల నుండి బి.ఎ. డిగ్రీ పొందిన తరువాత, అతను జామియా అహ్మదియ్యలో చేరాడు మరియు తన జీవితాన్ని విశ్వాస సేవకు అంకితం చేశాడు. 1975లో ఆయన సేవా రంగంలోకి ప్రవేశించి, మొదట పాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతాలలో నియమితులయ్యారు, ఆ తర్వాత అమెరికా, కెనడా మరియు గోయిటెమాలాలలో పనిచేశారు. దక్షిణాఫ్రికాలో జాతీయ అధ్యక్షుడిగా మరియు మిషనరీ-ఇన్-చార్జ్‌గా, గోయిటెమాల మరియు దక్షిణ కొరియాలో మిషనరీ-ఇన్-చార్జ్ మరియు జాతీయ అధ్యక్షుడిగా సేవలందించే అవకాశం ఆయనకు లభించింది. కెనడాలోని జామియా అహ్మదియ వైస్-ప్రిన్సిపాల్‌గా కూడా ఆయన పనిచేశారు, అక్కడ ఆయన తఫ్సీర్-ఉల్-ఖురాన్ మరియు ఇల్మ్-ఉల్-కలాంలను కూడా బోధించారు. 2017లో, ఆయన కెనడాలోని ఖజా బోర్డు అధ్యక్షుడిగా నియమితులయ్యారు మరియు 2023 వరకు ఆ హోదాలోనే పనిచేశారు. గోయిటేమాలాలో ఉన్నప్పుడు, బౌద్ధమతం యొక్క ఆధ్యాత్మిక నాయకుడు దలైలామాతో సంభాషణలో పాల్గొని, ఆయనకు ఇస్లాం సందేశాన్ని తెలియజేసే అవకాశం ఆయనకు లభించింది. మృతుడికి ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తె ఉన్నారు.

ఆయన కుమారుడు ఖాసిం రషీద్ సాహిబ్, తన తండ్రికి జమాత్ పట్ల

అపారమైన గౌరవం ఉందని, దానికి వ్యతిరేకంగా వచ్చే ఏ విమర్శలను తాను భరించేవారు కాదని పేర్కొన్నాడు. నిజాం-ఎ-జమాత్ పై వచ్చే ఏ విమర్శకైనా ఆయన పూర్తిగా స్పందించేవారు. అభ్యంతరం పూర్తిగా విన్న తర్వాత, ఆ వ్యక్తికి వారి తప్పును గ్రహించేలా చేసేవారు. ఆయన ఇలా అంటున్నాడు, "నా జీవితాంతం, నా తండ్రి సామూహిక ప్రార్థనలలో, ముఖ్యంగా తహజ్జద్ ప్రార్థనలో తన క్రమబద్ధతను కొనసాగించడం నేను చూశాను. అనారోగ్యం ఎంత తీవ్రంగా ఉన్నా, ఆయన ఎల్లప్పుడూ సామూహిక ప్రార్థనలు చేయడానికి ప్రయత్నించేవారు. తన చివరి అనారోగ్యంలో కూడా అలాగే ప్రయత్నించారు. ఆయన అదే విధానమును కొనసాగించారు. ఆయన తన అనారోగ్యాన్ని చాలా ఓపికగా మరియు కృతజ్ఞతతో భరించారు మరియు ఎల్లప్పుడూ అల్లాహ్‌ను స్తుతించారు, తన చివరి సంవత్సరంలో కూడా ఆయన అనారోగ్యం మరింత తీవ్రమైనప్పుడు కూడా అల్లాహ్‌ను స్తుతించుచూనే ఉన్నారు. ఎల్లప్పుడూ ఖిలాఫత్‌తో సంబంధం కలిగి ఉండాలని ఆయన తన పిల్లలకు సలహా ఇచ్చేవారు, ఆయన పదే పదే ప్రస్తావించేవారు.""ముస్లిం ప్రపంచం మరియు మానవాళి అందరి ఐక్యతకు ఇదే నిజమైన పరిష్కారం అని ఆయన నమ్మినందున, ఖిలాఫత్ గురించి సోషల్ మీడియాలో గర్వంగా మరియు నిర్భయంగా రాయమని ఆయన నన్ను ప్రోత్సహించేవారు. ఆయన తన వక్ఫ్ జీవిత అంకితభావం ప్రతిజ్ఞను అత్యంత విధేయతతో నెరవేర్చారు. 1980లు మరియు 1990లలో, ఎంటిఏ అధికారికంగా ప్రారంభం కానప్పుడు, ఆయన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గార్ల ప్రసంగాలను 24 నుండి 48 గంటల్లోపు ప్రజలకు కాపీ చేసి పంపిణీ చేసేవారు, ఖలీఫా సందేశం అందరికీ చేరేలా మరియు ఖలీఫాతో సంబంధం కొనసాగేలా చూసుకునేవారు" అని ఆయన అన్నారు. రబ్వాలో మిషనరీగా పనిచేస్తున్న ఆయన మేనల్లుడు మన్సూర్ నూర్-ఉద్-దిన్ సాహిబ్ ఇలా అంటున్నాడు, "దాదాపు యాభై మూడు సంవత్సరాలుగా ఆయన వక్ఫ్ బాధ్యతలను పూర్తి నిజాయితీ మరియు విధేయతతో నెరవేర్చడాన్ని నేను చూశాను. జమాఅత్ ప్రతినిధిగా తన విధులను నిర్వర్తిస్తూ, వర్తమాన ఖలీఫా పట్ల గల విధేయత మరియు ప్రేమతో ఆయనను వక్ఫ్ పట్ల అచంచలమైన నిబద్ధతతో చూశాను." జామియా అహ్మదియ్యలో ఆయన నియమితులైనప్పుడు, విద్యార్థులు ఉత్తమ విద్యార్థులు, మిషనరీలు మరియు బోధకులుగా పట్టభద్రులయ్యేలా ఆయన తన ఉపన్యాసాలను జాగ్రత్తగా సిద్ధం చేసేవారు. వర్తమానపు ఖలీఫా జామియాలో బోధనా బాధ్యతను తనకు అప్పగించినందున, ఈ నమ్మకాన్ని తన సామర్థ్యం మేరకు నెరవేర్చాలని ఆయన ఎప్పుడూ చెప్పేవాడు. మిర్జా ముహమ్మద్ అఫ్జల్ సాహిబ్ కూడా ఇలా తెలిపారు. వారు చాలా మర్యాద పూర్వకమైన మరియు ఆహ్లాదకరమైన స్వభావం కలిగిన మిషనరీ అని, చాలా కష్టపడి పనిచేసేవాడని మరియు జమాత్ సేవకు అంకితభావంతో ఉన్నవాడని కూడా ఆయన పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ జమాఅత్ పనికి ప్రాధాన్యత ఇచ్చేవారు మరియు ఏ పనిలోనైనా తన సహకారాన్ని అందించడానికి ఎప్పుడూ వెనుకాడలేదు. అబ్దుల్ నూర్ అబిద్ సాహిబ్ ఇలా అన్నారు, "ఆయన మాకు ఖురాన్ వ్యాఖ్యానాన్ని నేర్పించేవారు. ఆయన మాకు ఎంతో ప్రేమతో, అంకితభావంతో బోధించారు, విస్తృతమైన నోట్స్ రాయమని మమ్మల్ని కోరారు, వాటిని ఆయన నిశితంగా తనిఖీ చేసేవారు. ఈ నోట్స్ నేటికీ తమకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆయన చెప్పారు." సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని మన్నించుగాకా! మరియు కరుణించుగాకా!.

తదుపరి ప్రస్తావన సింధ్‌లోని హైదరాబాద్ జిల్లాకు చెందిన మిర్జా ఇంతియాజ్ అహ్మద్ సాహిబ్‌గారిది, వీరు మిర్జా నజీర్ అహ్మద్ సాహిబ్ కుమారుడు. ఆయన ఇటీవల మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారి కుటుంబంలో అహ్మదీయత్ వారి తాతగారైన, గౌరవనీయ ఇల్మ్ దీన్ సాహిబ్ ద్వారా ప్రవేశించింది. అతను మొదట ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా మరియు తరువాత వ్యక్తిగతంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి కాలంలో ఖాదియన్‌లోని జల్సా సలానా సమయంలో బైఅత్ గౌరవాన్ని పొందాడు. మిర్జా ఇంతియాజ్ సాహిబ్ తన బి.ఎ. పూర్తి చేసిన తర్వాత, తన సొంత వ్యాపారాన్ని ప్రారంభించాడు, ఒక మెడికల్ స్టోర్‌ను ప్రారంభించాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, తన యవ్వనం నుండి చివరి క్షణాల వరకు, జమాఅత్ సేవను అంకితభావంతో చేశాడు. అతను తహజ్జద్ ప్రార్థనలు క్రమం తప్పకుండా చేసేవాడు మరియు ఎవరికీ తెలియకుండా పేదలకు మరియు నిస్సహాయులకు రహస్యంగా సహాయం చేసేవాడు. ఆయన కుమారుడు ఇలా తెలిపాడు. తన తండ్రి అంత్యక్రియలకు సంఘార్ చాంగ్‌కు చెందిన ఒక షియా స్నేహితుడు వచ్చి ఇలా తెలిపాడు. "నాకు ప్రార్థన చేయడం లేదా ఉపవాసం ఉండటం ఎలాగో తెలియదు, ఇస్లామిక్ బోధనలు మరియు మర్యాదల గురించి నాకు తెలియదు. ఇంతియాజ్ సాహిబ్ నాకు ప్రార్థన మరియు ఉపవాసం ఎలా చేయాలో నేర్పించాడు (అయినప్పటికీ నేడు మనల్ని అక్కడ ముస్లిమేతరులుగా పరిగణిస్తారు). ఆయన మార్గదర్శకత్వం తర్వాత, నేను ఎప్పుడూ ప్రార్థనను వదులుకోలేదు మరియు క్రమం తప్పకుండా ప్రార్థనలు చేయడం ప్రారంభించాను." మిషనరీ అయిన మిర్జా మష్హూద్ సాహిబ్ ఇలా తెలిపారు. మిర్జా ఇంతియాజ్ సాహిబ్ తన మంచి స్వభావం, నిజాయితీ మరియు ఉన్నత నైతిక ప్రమాణాల కారణంగా స్థానిక సింధీ భూస్వాములతో అద్భుతమైన సంబంధాలను కొనసాగించాడు. అహ్మదీలు కానివారు కూడా తమ విలువైన వస్తువులను ఆయన వద్ద దాచేవారు. . హైదరాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఖాయిద్ షాబాజ్ సాహిబ్ ఇలా తెలిపాడు. ఆయన నిజాయితీపరుడు, వినయ పూర్వకమైనవాడు, చాలా సానుభూతిపరుడు, ఖిలాఫత్‌తో ప్రగాఢ అనుబంధం కలిగి ఉన్నవాడు మరియు నిజాం-ఎ-జమాత్‌ను తీవ్రంగా రక్షించేవాడు అని వర్ణించాడు. ఆయన స్థోమత లేని రోగులకు వైద్యాన్ని ఉచితంగా అందించేవాడు. ఆయన మృతి పట్ల చాలా మంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, ఆయన నిష్క్రమణ ఈ ప్రాంతంలో ఒక శూన్యాన్ని సృష్టించిందని వారు వ్యక్తం చేశారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనను మన్నించుగాకా! మరియు కరుణించుగాకా!.

తదుపరి ప్రస్తావన అల్జీరియాకు చెందిన గౌరవనీయులైన అల్-హాజ్ ముహమ్మద్ బిల్ అరబీ సాహిబ్ గారిది. వారు ఇటీవల 82 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మొదట అల్జీరియా నుండి వచ్చిన ఆయన ఫ్రాన్స్‌లో నివసించారు. ఆయన 2015లో తన భార్యతో కలిసి యు.కే జల్సా సలానాను సందర్శించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో బైఅత్ చేసి తిరిగి వచ్చారు. జల్సా మొదటి రోజున, ఆయన ఆ ప్రదేశంతో ఒక వింత అనుభూతిని అనుభవించారు, తాను ఇంతకు ముందు అక్కడ ఉన్నట్లుగా భావించారు. చాలా సంవత్సరాలుగా ఆ ప్రదేశం మరియు దాని పర్యావరణం గురించి తనకు కలలు వచ్చాయని ఆయన వివరించారు. బైఅత్ చేసే ముందు రోజు, ఆయనకు ఇలాంటిదే మరొక కల వచ్చింది, అది ఆయనను మరియు ఆయన భార్యను మసీహ్ మౌఊద్ (అ) జమాత్‌లో చేరమని ప్రేరేపించింది. ఆ జల్సా సమయంలో అహ్మదీలు మరియు అహ్మదీలు కానివారు అతని కుటుంబంలోని 35 మంది సభ్యులు, ఫ్రాన్స్ నుండి వచ్చారు, వారిలో ఎనిమిది మంది అతని మాదిరిని అనుసరించి జల్సా సమయంలోనే బైఅత్ చేశారు. ఆయన తన పిల్లల్లో మతపరమైన విలువలను పెంపొందించడానికి ఎంతో కృషి చేశాడు, ప్రార్థన మరియు ఖురాన్ బోధనలను నేర్చుకోవడానికి వారిని మత పాఠశాలల్లో చేర్పించాడు. ఆయన పిల్లలు ఆయన కంటే ముందే అహ్మదీయత్‌ను అంగీకరించారు. వారి పిల్లలు ఇలా తెలిపారు. వారి తండ్రి వారికి మతపరమైన బోధనలు బోధిస్తున్నారని, తమ హృదయాలలో విశ్వాసం మరియు విధేయత పట్ల లోతైన ప్రేమను నింపారని, ఇది వారికి అహ్మదీయత్‌ను అంగీకరించడం సులభతరం చేసిందని వారు చెప్పారు. అహ్మదీయత్ వారి కుటుంబంలోకి వారి పెద్ద కుమారుడు ముహమ్మద్ బిల్ అరబి ద్వారా ప్రవేశించింది. అతను ఉపగ్రహ ఛానెల్‌ను సర్దుబాటు చేస్తున్నప్పుడు ఎంటిఏ కనిపించింది. మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారిని చూశాడు. ముఖ్యంగా యేసు మరణం గురించి విస్తృతమైన పరిశోధన తర్వాత, 1995 జల్సా సలానా యు.కే సమయంలో ఆయన బైఅత్ చేశాడు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఆయన తండ్రి బైఅత్ చేశాడు, అయితే, కుమారుడు ఆయన కంటే ముందే వచ్చాడు. అల్-హాజ్ సాహిబ్ క్రమం తప్పకుండా ఫ్రాన్స్ మరియు అల్జీరియా మధ్య ప్రయాణించేవారు. 2017లో, అల్జీరియన్ పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి, ఆయన పిల్లలను అహ్మదీలుగా గుర్తించి అరెస్టు చేశారు. అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించిన ఆయన, స్టేషన్‌లో పోలీసులు అడిగినప్పుడు సంకోచం లేకుండా తనను తాను అహ్మదీగా ప్రకటించుకున్నారు, చట్టానికి కట్టుబడి ఉన్నానని, కానీ అధికారులు అనుమతించినప్పుడల్లా తన ఇల్లు మొదటి అహ్మదీ కేంద్రంగా మారుతుందని అన్నారు. ఆయన ఈ విషయాన్ని బహిరంగంగా మరియు ధైర్యంగా చెప్పారు. ఆయనకు ఖిలాఫత్ మరియు ఖలీఫా పట్ల అపారమైన ప్రేమ ఉంది మరియు జమాత్‌కు సేవ చేయడం పట్ల తీవ్ర మక్కువ ఉంది. ఫ్రాన్స్‌లోని ఆయన ఇల్లు చాలా సంవత్సరాలుగా సమావేశాలు మరియు శుక్రవారం ప్రార్థనలకు వేదికగా పనిచేసింది. ఆయన 81 ఏళ్ల భార్య మరియు ఎనిమిది మంది పిల్లలను విడిచిపెట్టారు, వారిలో ఏడుగురు అహ్మదీలు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో. ఆయన కుమారులలో ఒకరు కార్యదర్శి తబ్లిగ్ మరియు ఫ్రాన్స్‌లోని అరబిక్ డెస్క్‌కు

బాధ్యత వహిస్తున్నారు మరియు ఆయన కుమార్తెలు కూడా జమాఅత్‌కు చురుకుగా సేవ చేస్తున్నారు. ఒక అల్జీరియన్ అహ్మదీ ఇలా వ్రాసాడు. మృతుడు చాలా దయగల, ఉదారమైన వ్యక్తి, మసీహ్ మౌవూద్ (అ)ను గుర్తించి, బైఅత్ చేయు భాగ్యాన్ని కల్పించినందుకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలిపారని రాశారు. ఈ కాలపు ఇమాంను విశ్వసించిన తర్వాత వారి విశ్వాసం మరియు నమ్మకం బలపడిందని ఆయన చెప్పారు. అల్జీరియా అధ్యక్షుడు నేషనల్ అన్సరుల్లా, అల్-హాజ్ సాహిబ్ తన ఇంటిని జమాత్ కార్యక్రమాలు మరియు సమావేశాల కోసం క్రమం తప్పకుండా ఇచ్చేవాడని, తన ఇంటిలో కొంత భాగాన్ని నమాజ్ సెంటర్‌గా అంకితం చేసేవాడని పేర్కొన్నారు. మరొక అల్జీరియన్ అహ్మదీ ఇలా వ్రాసారు. అల్లాహ్ తో వారికి ఉన్న ప్రత్యేక అనుబంధంపు మరియు నిష్టాపరతలను ఒక ఉదాహరణగా, చెప్పవచ్చును. ఎల్లప్పుడూ సమయపాలన పాటించడానికి ఆసక్తిగా ఉండేవారు. , తీవ్రమైన అనారోగ్య సమయంలో కూడా క్రమం తప్పకుండా తహజ్జుద్ ప్రార్థనలను నిర్వహిస్తూ, వినయం మరియు దృఢ నిశ్చయంతో దుఆలు చేసేవారు. అల్లాహ్ ఆయనను మన్నించుగాకా!. మరియు కరుణించుగాకా!. ఆయన స్థాయిని పెంచుగాకా!.

తదుపరి ప్రస్తావన హైదరాబాద్ జిల్లాలోని కోత్రికి చెందిన గౌరవనీయులైన ముహమ్మద్ అష్రఫ్ సాహిబ్ గారిది. వీరు ఇటీవల 70 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారు కాంగోలో మిషనరీగా పనిచేస్తున్న నవీద్ అష్రఫ్ సాహిబ్ గారి తండ్రి. సేవా రంగంలో ఉండటం వల్ల తన తండ్రి అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాడు. అహ్మదీయత్ వారి కుటుంబంలోకి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ నూరే ఇలాహి రజి గారైన వారి తాత ద్వారా వచ్చింది. కాంగోలో పని చేస్తున్న మిషనరీ నవీద్ అష్రఫ్ సాహిబ్ ఇలా వ్రాసారు. తన తండ్రి ధార్మిక ప్రేమను వారసత్వంగా పొందాడని, అది తన పూర్వీకుల నుండి సంక్రమించిందని రాశారు. ఆయన భక్తిపరుడు, గొప్పవాడు, ప్రార్థనాపరుడు మరియు ఖిలాఫత్‌తో ప్రగాఢ అనుబంధం కలిగి ఉండేవారు. వివిధ హోదాల్లో జమాత్‌కు చురుకుగా సేవ చేస్తుండేవారు. ఆయన చాలా కష్టపడి పనిచేసేవారు మరియు ఆతిథ్యమిచ్చేవారు. 1992లో, ఆయన విశ్వాసం కారణంగా కొన్ని రోజులు జైలు శిక్ష అనుభవించారు. ఆయన ఖురాన్ పఠనం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులాఫాల రచనలను చాలా ప్రేమతో మరియు ఆసక్తితో చదివేవారు, శ్రోతలు చాలా కదిలిపోయారు. ఆయనకు అందమైన స్వరం ఉంది. ఆయన మరణించిన తర్వాత, జమాత్ యొక్క గట్టి ప్రత్యర్థి కూడా ఆయన అసాధారణమైన మరియు భక్తిగల స్వభావాన్ని గుర్తించి సంతాపం తెలియజేయడానికి వచ్చారు. ఆయనలాంటి వ్యక్తిని తాను ఎప్పుడూ చూడలేదని కూడా ఆయన అన్నారు. 1992లో కోత్రిలో తీవ్రమైన వ్యతిరేకత సమయంలో, ఆయన తన విశ్వాసం కోసం జమాత్ ప్రత్యర్థులను ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆయన మరణానికి ఒక రోజు ముందు, ఆయన ఒక కార్యవర్గ సమావేశానికి హాజరయ్యారు మరియు తన చందా చెల్లించారు. ఆయన మరణించిన రోజున కూడ తహజ్జుద్ నమాజ్ చేశారు, పవిత్ర ఖురాన్ పఠించారు, ఫజర్ నమాజ్ చేశారు మరియు ఉదయం 7:45 గంటలకు మరణించారు. మాజీ ఖాయిద్ హైదరాబాద్ షాబాజ్ అహ్మద్ సాహిబ్ ఇలా వ్రాసారు. ఆయన అత్యంత అంకితభావం కల్గినవాడు, ధైర్యవంతుడు మరియు ఇస్లాం మతం బోధించడం పట్ల మక్కువ కలిగిన వ్యక్తిఅని అభివర్ణించారు. జమాత్ కు సేవా కార్యక్రమాలు చేయడం, అవి తన వ్యక్తిగత, రోజువారీ విషయాలు అన్నట్లుగా ఉండటం తాను గమనించిన గొప్ప లక్షణం అని ఆయన అన్నారు. ఆయన తన జమాఅత్‌కు సేవ చేసిన విధానం ఇది. నవీద్ అష్రఫ్ సాహిబ్ పనిచేస్తున్న కంపెనీ గురించి జరిగిన ఒక సంఘటనను షాబాజ్ సాహిబ్ గుర్తుచేసుకున్నారు. ఒక సందర్భంలో, జమాత్ వ్యతిరేకత తీవ్రంగా పెరిగింది మరియు అష్రఫ్ సాహిబ్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని మతాధికారులు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చారు. అప్పుడు జనరల్ మేనేజర్ ఇలా సమాధానమిచ్చారు, "అతను అహ్మదీ, ఖాదియానీ లేదా మిర్జాయ్ అనే వాస్తవాన్ని పక్కన పెట్టండి. అతని తొలగింపును సమర్థించడానికి నాకు ఒక కారణం లేదా లోపం చూపెట్టండి." ఎటువంటి తప్పును చూపించలేక, మతాధికారులు వెళ్ళిపోయారు. మరియు అతను తన ఉద్యోగాన్ని కొనసాగించాడు. అతనికి భార్య, ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు, అలాగే అనేక మంది మనవరాళ్ళు అతని గుర్తుగా ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనిని మన్నించుగాకా! అతనిని కరుణించి, అతని హోదాను పెంచుగాకా!.

(12వ పేజి తరువాత)

యూరప్ దేశాలకు చెందిన వారు కూడ ఇస్లాంను స్వీకరించి ముస్లింలుగా మార్చేవారు. ఆ అభివృద్ధి వలన ఏనాడు ఇస్లాం ఇలా దీన స్థితికి చేరేది కాదు. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీహాద్ యొక్క రకాలను ప్రపంచానికి వివరించిరి. వారు అలైహిస్సలాం ఖడ్గంతో చేయు జీహాద్ రద్దు చేయబడినదని ప్రకటించకుండా ధర్మ శాసనం ప్రకారం ఈ కాలనికి అనువైన జీహాద్‌ను వారు అలైహిస్సలాం ఎంచుకొని, ఎంతో ధైర్యముగా ఆ జీహాద్‌ను ప్రారంభించిరి. ఆ విధముగా ప్రపంచమంతయు ఇస్లాం ప్రచారం చేసిరి. ఒకవేళ ముస్లింలు ఈ జీహాద్‌ను ప్రారంభించినచో నేడు కూడ విజయము సాధించెదరు. ఒకవేళ ముస్లింలు ఈ విషయమును అర్థం చేసుకున్నచో వారు అలైహిస్సలాం చేసిన కార్యము ఒక ఘనత గల ఇస్లాం సేవయని ఆమోదించెదరు.

3). ఇస్లాం అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టిరి. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వం ధార్మిక యుద్దాలు, గోరిల్లా యుద్ధాన్ని తలపించేవి. ఏదో ఒక అంశంను తీసుకొని అన్ని ధర్మాల వారు పోటి పడేవారు. తమ శత్రువును తలదించుకునేలా చేయుటకు (ఓడించుటకు) ప్రయత్నించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధానాన్ని రద్దుచేస్తూ, ధార్మిక సత్యాన్ని గ్రహించుటకు ఈ క్రింది నిబంధలను ప్రకటించిరి.

1). స్వచ్ఛతపై: అనగా ప్రతి ధర్మము ఏ లక్ష్య సాధన కొరకు ఈ ప్రపంచములో అడుగిడినదో ఆ లక్ష్య సాధనకై నేడు కూడ పని చేయుచున్నాదా? నిరూపించవలెను. అనగా ఆ ధర్మమును అనుసరించు వారు దాని సిద్ధాంతాలపై నడుచుకొనుచు ఆ లక్ష్య సాధనకు కృషి చేయుచున్నారా? లేదా?. ఉదా॥ దేవుని ప్రీతి పొందడమే ఒక ధర్మపు లక్ష్యమైనచో, ఆ ధర్మమును అనుసరించు వారు దేవుని ప్రీతిని పొందుచున్నారని వారు నిరూపించాలి.

2) సాక్ష్యాధారాలు: ధార్మిక సమావేశాలు, చర్చలు కొనసాగించుటకు వారి దైవ గ్రంధము నుండి వారు ప్రకటించే అంశంనకు సాక్ష్యాధారాలు చూపాలని వారు అలైహిస్సలాం నిబంధనను ఏర్పాటు చేసిరి. ఈ విధముగా ధార్మిక ప్రపంచీకుల దృష్టిని వారు అలైహిస్సలాం ఈ నిబంధన వైపు మళ్ళించిరి. ఆ కాలంలో ఒక విచిత్రమైన ఆనవాయితి కొనసాగేది. ప్రతి వ్యక్తి తన ఆలోచనలను తన ధర్మానికి చెందినవని తెల్పుచు వాటిపై చర్చలు ప్రారంభించే వారు. చివరికి వచ్చే ఫలితము ఏమిటనగా, ఒక్కరు విజయము సాధించేవారు కాదు, వారి ధర్మము విజయము చెందేది కాదు. అలా కానిచో అతడు ఓటమి చెందే వాడు కాదు, అతని ధర్మము ఓటమి చెందేది కాదు. ఈ విధముగా ప్రజలు అనవసరముగా తమ సమయాన్ని వృధా చేసుకునే వారు. కావున ఎవరు ఏ విషయమును గూర్చి చర్చించ దలచిరో వారు ముందుగా తమ దైవ గ్రంధములో ఆ విషయము ఉన్నదని సాక్ష్యాధారాలతో నిరూపించాలి. అంతేగాకా చర్చించు సమయంలో ఆధారాలు కూడ వారి ధార్మిక గ్రంధము నుండే చూపించాలి. ఎందుకనగా దైవ గ్రంధము ఆధారాలు లేకుండా ఉండరాదు. కాని తమ వాగ్దానాలకు సహాయముగా తమ ధర్మమునకు చెందిన ఇతర గ్రంధాల నుండి కూడ ఆధారములు చూపవచ్చును. వారి అలైహిస్సలాం ఈ నిబంధన ధార్మిక ప్రపంచములో ఒక అలజడిని సృష్టించినది.

3). వారు (అ) ప్రకటించిన మూడవ నిబంధన ఏమిటనగా, అంతర్జాతియ ధర్మముగా చెప్పుకోబడుచున్న ధర్మముల వారు కేవలం వారి ధర్మములలో ఉత్తమమైన బోధనలు ఉన్నాయని చూపించడమే గాకుండా, అంతర్జాతియ స్థాయికి చెందినట్లుగా అందరి మనస్సులను సంతృప్తి పరచు విధముగా, అందరి అవసరాలను తీర్చుటకు అనువైన బోధనలు ఉన్నట్లుగా కూడ నిరూపించాలి.

4). ఇస్లాం మరియు ముస్లిం అభివృద్ధి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన నాలుగవ కార్యమేమనగా, భారతదేశములోనే ఎంతో ఉత్సాహ వంతులుగా పేరు గాంచిన సిక్కు మతస్థులను ఇస్లాం ధర్మమునకు సమీపం వరకు తీసుక వచ్చిరి. అంతేగాకా సిక్కు ధర్మ స్థాపకుడు బాబా నానక్ రహ్మతుల్లా అలైహి ముస్లిం సూఫీలతో సాధారణంగా, బాబా ఫరీద్ రహ్మతుల్లాహ్ తో ప్రత్యేకమైన అభిమతాన్ని, ప్రేమాభిమానాలను కల్గి యుండేవారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరిత్రకు చెందిన గ్రంధాల ద్వారా, సిక్కు ధార్మిక గ్రంధాల ద్వారా నిరూపించిరి. ఈ పరిశోధన ఎంత ప్రయోజనకరమైన పరిశోధన అనగా సిక్కు ధర్మమునకు చెందిన ఒక వర్గము వారు ఈ సత్యాన్ని చూసి ప్రభావితులైరి. త్వరలోనైన, ఆలస్యముగానైన ఈ పరిశోధన ఒక గొప్ప ఫలితమును చేకూర్చును.

(తదుపరి సంచికలో)

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఘన కార్యములు

ఉపన్యాసము: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు.

(2వ భాగం)

( గత సంచిక తరువాత) ప్రజలు అల్లాహ్ తాలాను కొనియాడదలచినచో వారికి పద్యాలు లభించును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కీర్తి ప్రతిష్టలను పాడదలచినచో వారికి పద్యాలు లభించును. కాని పవిత్ర ఖుర్ఆన్‌ను కొనియాడ దలచినచో వారికి మాత్రం పద్యాలు లభించవు. ఎంతో కఠినత్వం గల శత్రువైనను చివరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యాలును చదువేవారు. పైగా మిర్జా గారు చెడ్డవాడైనను, పద్యము మాత్రము చాలా ఉత్తమముగా వ్రాసెను అని అంటూ ఉండేవారు. మరల వారి పద్యాలను చదువే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్‌ను కృతికా నక్షత్రం నుండి తీసుక వచ్చారని ఈ విధముగా నిరూపితమైనది.

**దేవదూతలను గూర్చి తప్పుడు అభిప్రాయం**

దైవదూతలను గూర్చిన తప్పుడు అభిప్రాయాలను దూరంచేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన 5వ కార్యమును కూడ నెరవేర్చిరి.

1), మానవ అంతర్గత శక్తులను కొందరు దేవదూతలుగా భావించుకునేవారు. దేవునికి దేవదూతల అవసరం ఎందుకు వచ్చును. అని ప్రశ్నించుకునే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు ఊహా రూపంలో ఉండరని, వారు ఈ ప్రపంచ వ్యవస్థలో ఒక ప్రయోజనం చేకూర్చు ఉనికి గల వారని తెల్పుచూ వారి అనుమానాలను కూడ దూరం చేసిరి.

2), దేవదూతలు కూడ మానవుల వలే నడుస్తూ, పరుగెడుతూ, తమ భాధ్యతలను నెరవేర్చుదురని ప్రజలు భావించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు కేవలం ప్రభావ శక్తితో పనులు చేయుదురు కాని ప్రాంతాలు మార్చుకుంటూ పనులు చేయరని నిరూపించినారు.

3), దేవదూతలు కూడ తప్పిదాలు చేస్తారనే ఆలోచనలు కూడ మానవులు ఆలోచించసాగిరి. ఆధమ్ సంఘటనను గూర్చి ఈ విధముగా చెప్పుకొనుచున్నారు. ఆధమ్‌ను పుట్టించవలసిన అవసరం ఏమిటని దేవదూతలు అల్లాహ్‌ను ప్రశ్నించినారు. అదే విధముగా కొందరు దేవదూతలు ప్రపంచములోకి వచ్చి వ్యభిచారి ప్రేమలో పడిపోయినారని, అందుకు వారిని అల్లాహ్ తాలా శిక్షించి, చాహ్ బాబుల్ వద్ద నేటికి బందించి ఉన్నాడని కథలు చెప్పుకుంటున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలపై చేయబడిన ఆరోపణలన్నింటిని దూరం చేసి వారి పవిత్రతను కొనియాడిరి.

4) మరి కొందరు ఏకముగా దేవదూతలను పనికిమాలిన ప్రాణులుగా భావించుచుండిరి. అంతేగాకా గొప్ప గొప్ప చక్రవర్తులు తమతో పాటు కొందరిని వెంట పెట్టుకున్నట్లే, దేవుడు కూడ దేవదూతలను వెంట పెట్టూకున్నాడని కథలు చెప్పుకునేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కథనాలను ఖండిస్తూ, ఈ ప్రపంచ వ్యవస్థలన్నియు వారి ఆధీనంలో నడుస్తున్నాయని, అంతేగాకా, వారు తమ కర్తవ్యముగా మానవుని హృదయాలలో సత్కార్యములు చేయు కోరికలను కల్గించెదరని, మరియు మానవుడు వారితో అనుబంధమును కొనసాగించినచో వారి ఆధ్యాత్మిక విజ్ఞానం వృద్ధి చెందునని తెలుపడమైనది.

**ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను కూడ వారు దూరం చేసిరి**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన 6వ కార్యము ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను దూరం చేయడం.

1). ప్రవక్తలను గూర్చిన మొదటి తప్పుడు భావం ఏమిటనగా, సున్నీ ముస్లింలు దైవజనులను, సూఫీలను, వారికి సంబంధించిన కొన్ని వర్గాల వారిని తప్ప మిగిలిన వారిని అనగా ప్రవక్తలను అగౌరవంగా తలచుకునేవారు. కొందరు అనుమానంను మాత్రమే వ్యక్త పర్చేవారు, కానీ కొందరు తెలిసి కూడ ప్రవక్తలు పాపములు చేసినారని ప్రచారం చేసేవారు, అలా ప్రచారం చేయడంను కూడ వారు పాపంగా భావించేవారు కాదు. హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాంను గూర్చి మూడు చోట్ల అబద్ధం ఆడినట్లు ప్రచారం చేసేవారు. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం దొంగతనం చేసినాడని సగర్వంగా తెలుపుకునేవారు. హజ్రత్ ఇల్యాస్ అలైహిస్సలాం దేవునితో కోపగించు కున్నట్లు ప్రచారం చేసేవారు. దావూద్ అలైహిస్సలాం ను గూర్చి వారు మరోకరి భార్యపై వ్యామోహం పడినట్లు , ఆమెను సొంతం చేసుకొనుటకు ఆమె భర్తను యుద్ధానికి పంపి యుద్ధములో మరణించుటకు కారణమైనట్లు అతి దారుణంగా తెలుపేవారు. వారి ఈ జబ్బు కేవలం పూర్వపు ప్రవక్తల వరకే పరిమితం గాకుండా మన ప్రవక్త, ఆధమ్ సంతానానికే కారకుడు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై కూడ ఆరోపణలు చేయడం ప్రారంభించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ ఆలోచనలన్నియు, కథనాలన్నియు వాస్తవం కాదని, అందుకు తగిన ఆధారాలు లేవని, ప్రవక్తలు తప్పిదాలు చేయరని నిరూపించడం జరిగినది.

2), ప్రవక్తలను గూర్చిన రెండవ తప్పుడు కథనం ఏమిటనగా, ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటనగా ఒకవైపు ప్రవక్తలు పాపులని ప్రచారం చేస్తూనే మరోవైపు ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు అని మరో అభిప్రాయమును కల్గి యుండడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను విజ్ఞాన అంశంగా పేర్కొనడం జరిగినది. అంతేగాకా ప్రవక్తలతో అప్పుడప్పుడు పొరపాట్లు జరగాలని కూడ వారు నిశ్చయముగా తెల్పిరి, ఎందుకనగా ఆ తప్పిదాల వలన వారిపై అవతరించే సువార్త వాణి వారు స్వయముగా ఏర్పాటు చేసినది కాదు, అల్లాహ్ తాలా నుండి అవతరించబడినదని ప్రజలకు తెలియును.

మరో విషయం ఏమిటనగా ప్రవక్తల నుండి తప్పిదాలు జరగవు, అల్లాహ్ తాలాయే వారి నుండి కావాలని తప్పిదాలు జరిపిస్తాడు. ఫలితముగా ప్రవక్త యొక్క స్థాయి పెరుగును. అందుకు ఉదా॥ హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం యొక్క స్వప్నం. వారి అలైహిస్సలాం కి తన కుమారుడిని వదించుచున్నట్లు స్వప్నంలో చూపినప్పుడు దాని అర్థం తన కుమారుడిని నిజముగా వదించడం కాదు. ఒకవేళ కుమారుడిని వదించుటయే అసలు అర్థమైనచో, కుమారుడిని వదించుచున్నప్పుడు అల్లాహ్‌తాలా మరల ఎందుకు నివారించెను.

3). మూడవ తప్పిదము ఏమనగా, ప్రవక్తలు ప్రళయకాలంన చేయు సిఫార్స్ గూర్చి, ఇవి రెండు భాగాలు. మొదటి భాగము, మనము ఏమి చేసినను తప్పులేదు. మన తప్పులన్ని ంటిని గూర్చి ప్రవక్తలు సిఫార్స్ చేసినప్పుడు అల్లాహ్ తాలా వాటినన్నింటిని మన్నించివేయును. పాప విముక్తులను చేసి మోక్షమును ప్రసాదించును అనే అభిప్రాయమును కల్గి యున్నారు. ఈ విషయంపైనే ఒక కవి ఇలా తెలుపెను.

**ముస్తహిఖ్-ఏ- షిఫాఅత్ గునాహ్ గారాహ్ అంద్**

అనగా షిఫాఅత్ చేయబడుటకు అసలైన అర్హులు పాపత్ములు మాత్రమే.

రెండవ భాగము: మరి కొందరు పై వారికి భిన్నమైన అభిప్రాయమును కల్గి యున్నారు. అనగా సిఫార్స్ చేయుంచుకోవడం కూడ ఒక విధమైన అన్యారాధనయేనని, ఇలా సిఫార్స్ చేయించుకునే వారంటే అల్లాహ్‌తాలా ఇష్టపడదని భావిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ రెండు సిద్ధాంతాలను రద్దు చేసిరి. అంతేగాకా సిఫార్స్ యొక్క వాస్తవికతను వారు ఈ విధముగా వివరించిరి. సిఫార్స్ అనునది ఒక ప్రత్యేక సమయంలో మాత్రమే చేయబడుతుంది. అది కూడ అల్లాహ్ తాలా ఆదేశాను సారమే చేయబడుతుంది. అందుకే సిఫార్స్ చేయబడుననే అభిమతంపైనే నమ్మకం పెంచుకొని తప్పులు చేయడం సరికాదు. మానవుడు తన శక్తి సామర్థ్యములతో పూర్తిగా ప్రయత్నం చేసినా కూడ విముక్తిని పొందలేని

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

సమయంలో అల్లాహ్ తాలా సిఫార్స్ చేయమని ప్రవక్తలను ఆదేశించును. మానవుడు కూడ సిఫార్స్ చేయబడుటకు కూడ అర్హతను సాధించుకోవాలి, అంతేగాని ఆ అర్హతను కోల్పోకూడదు. ఎందుకనగా షఫి అనగా జంట అని అర్థం. కావున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో అనుబంధమును ఏర్పర్చుకోనంత వరకు సిఫార్స్ ద్వారా క్షమించబడలేము. సిఫార్స్‌ను విగ్రహారధన తో సమానంగా భావించేవారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: ఒకవేళ అధికారికముగా సిఫార్స్ చేసినచో, అనగా ఒక వేళ సిఫార్స్ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా చేసినచో అది అన్యారాధనగా భావించబడును. కాని ఇక్కడ అతని ఆదేశాను సారమే సిఫార్స్ చేయబడునని అల్లాహ్ తాలా స్వయముగా తెలుపుచున్నాడు. అనగా మేము స్వయముగా అనుమతినిచ్చి ప్రవక్తల నుండి ఈ పనిని చేయించెదము. అప్పుడు ప్రవక్త సిఫార్స్ చేయును. ఈ చర్య అన్యారాధాన క్రిందికి ఏ మాత్రం రాదు. ఇందులో దేవునితో సమానమైన భావన రాదు, అతని గుణాలు ఇతరుల నుండి కనుమరుగు కావు.

4). ప్రవక్తలను గూర్చి మరో తప్పుడు అభిప్రాయము ఏమిటనగా, ప్రత్యేకించి ముస్లింలు ఏసు క్రీస్తు ప్రవక్తను గూర్చి భిన్నాభిప్రాయాలు కల్గియున్నారు. ఏసు క్రీస్తు జీవితమంతయు తప్పిదాలతో నిండి యుండున్నట్లుగా చేసారు. ప్రజలు కూడ వారిని గూర్చి అపోహలలో మునిగి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటినన్నింటిని దూరం చేసిరి.

అన్నింటికన్న ముందు ఏసు క్రీస్తు జననంను గూర్చి ప్రథమ ఆరోపణ చేసిరి. ఏసు క్రీస్తు జననం మానవ జననం కన్న అత్యంత ఉన్నతమైనదని ముస్లింలు, ముస్లిమేతరులు అందరు విశ్వసించ సాగారు. అంతేగాకా వారు దేవుని ఆత్మతో జనించారని, దేవుడు అతనితో సంభాషించేవాడని, ఈ విధముగా వారికి సమానముగా మరొకరు లేరని కూడ ప్రజలు నమ్మకాన్ని కల్గియుండేవారు. వారి ఈ ఆలోచనలు ఆన్యారాధనకు దారులు తెరచినవి. ప్రవక్తలందరిలో దేవుని ఆత్మ ఉంటుందని, అందరితో దేవుడు మాట్లాడుతాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తేల్చి చెప్పిరి. అంతేగాకా ఏసుక్రీస్తు అక్రమ సంతానికి చిహ్నామని వాదించే యూదుల నోరు మూయించుటకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో వారిని గూర్చి ప్రత్యేకముగా దైవాత్మ గలవాడని, దైవము అతనితో సంభాషించునని తెలుపడమైనదే గాని, వాస్తవానికి ప్రవక్త లందరు దైవాత్మ కలవారని, వారితో దేవుడు సంభాషణలు కొనసాగించాడని కూడ తేల్చి చెప్పటం జరిగినది. పవిత్ర ఖుర్ఆన్‌లో సులైమాన్ ప్రవక్త అవిశ్వాసుడు కాదని పేర్కొనడం జరిగినది. అంత మాత్రమునే సులైమాన్ ప్రవక్త గాకుండా మిగిలిన వారందరు అవిశ్వాసులని దాని అర్థం కాదని కూడ వారు అలైహిస్సలాం నిరూపించిరి. వారు అవిశ్వాసుల కోవకు చెందిన వారని వారిపై ఆరోపణలు చేసినందునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ ద్వారా వారిపై గల ఆరోపణలను ఖండించెను. ఇతర ప్రవక్తలపై ఇలాంటి ఆరోపణలు చేయబడలేదు కావున వారి విశ్వాసంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో చర్చించ బడలేదు. ఖండించ బడలేదు. (సయ్యిద్‌నా హజ్రత్ ముస్లే మౌవూద్ (రెండవ ఖలీఫాగారు) రజియల్లాహ్ అనుహూ ఏసు క్రీస్తు గూర్చి ముస్లింలలో, ముస్లిమేతరులలో ఉన్న తప్పిదాలనన్నింటిని విపులంగా చర్చించిరి).

**మహత్యములను గూర్చి తప్పుడు సిద్ధాంతాలు**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఏడవ కార్యమేమనగా మహత్యములను గూర్చి గల చెడు ఆభిప్రాయాలను వారు అలైహిస్సలాం సవరించిరి. ప్రాపంచీకులు మహత్యములను రెండు రకాలుగా విభజించుకొనిరి. ఒకరు మహాత్యమునలు పూర్తిగా వ్యతిరేకించే వారు. మరి కొందరు ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారు. మహత్యములను పూర్తిగా వ్యతిరేకించేవారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆధారాలను చూపడమే గాకుండా, వారు స్వయముగా వారి ద్వారా బహిర్గతమయ్యే మహత్యములను కూడ వారికి చూపించి వారి నోరును శాశ్వతముగా మూసివేసిరి.

ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారికి మహత్యము ఒక అదృశ్య శక్తి వలన బహిర్గతమయ్యే ప్రక్రియ పేరు అని, ఆ అదృశ్య శక్తి ప్రదర్శనను తిలకించుటకు, అపారమైన సామర్థ్యము ఉండాలని కూడ తెల్పిరి. అంతేగాకా వారు అలైహిస్సలాం విశ్వసనీయమైన మహత్యములకు ఈ క్రింది నిబంధనలను వివరించిరి. 1) దైవ గ్రంథములో పేర్కొనబడిన మహత్యము లేదా అసాధారణమైన చారిత్రక నిదర్శనాలు గల మహత్యములు. 2) చూడడానికి ఆశ్చర్యమును కల్గించిన కూడ అవి దైవ సాంప్రదాయమునకు విరుద్ధమైనవి కాకూడదు. ఉదా॥ ఈ ప్రపంచములో ఏ మృతజీవి కూడ సజీవం కాదని దేవుడు తెల్పుచున్నప్పుడు, ఫలానా ప్రవక్త, ఫలానా దైవజనుడు మృత జీవులను సజీవం చేసేవాడని పేర్కొనడం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశానికి విరుద్ధముగా ఉన్నందున దానిని మనము విశ్వసించలేము. ఎందుకనగా మహత్యములు ప్రదర్శించే అస్థిత్వమే మృత జీవులు సజీవం కాలేవని నిశ్చయముగా తెలుపుచున్నాడు.

3). మహత్యములలో ఒక వంతు గోప్యత చాలా అవసరం. ఒకవేళ గోప్యత లేనిచో ఆ మహత్యము వలన వృద్ధి చెందే విశ్వాసం వృధా అయిపోతుంది. ఉదా॥ ఒకవేళ ఇజ్రాయిల్ దేవదూత ప్రత్యక్షమై మీరు ఫలానా ప్రవక్తను విశ్వసించండి, లేనిచో మీ ప్రాణాలు తీసుకెళ్ళెదనని హెచ్చరించినచో ప్రజలు తప్పకుండ ఆ ప్రవక్తను విశ్వసించెదరు. అలాంటి విశ్వాసము యొక్క ప్రయోజనము ఏమిటి?. అందుకే మహత్యములలో గోప్యత అవసరం. ఎందుకనగా మహత్యములు విశ్వాసం కొరకే ప్రదర్శించబడుతాయి.

**ధర్మ శాసన వైభవమును స్థిరపర్చుట**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎనిమిదవ కార్యము ఏమిటనగా ధర్మ శాసన వైభవమును స్థిరపర్చిరి. ధర్మ శాసనపు వైభవము ముస్లింలలో, ముస్లిమేతరులలో తగ్గిపోయినది. వారి అలైహిస్సలాం ద్వారా మరల స్థిరపర్చబడినది.

1) ప్రజలు ధర్మ శాసనంను భారముగా భావించుచుండిరి. ఏసుక్రీస్తు ప్రజలను ధర్మ శాసనం నుండి రక్షించుటకే వచ్చినాడని క్రైస్తవులు ప్రచారం చేస్తుండిరి. అనగా వారి దృష్టిలో ధర్మ శాసనంను భారమైనదిగా, అందుకే వారిని కాపాడుటకు ఏసు క్రీస్తు అవతరించాడని భావించేవారు. వాస్తవానికి ధర్మ శాసనం మార్గ దర్శనం చేయును, ఏ వ్యక్తి కూడ మార్గదర్శనంను భారంగా భావించడు. ఒకవేళ ఎవరైన ఒకరికి సరైన మార్గమును చూపినచో అతడు దానిని భారముగా ఎందుకు భావించును. ముస్లింలు కూడ ధర్మ శాసనంపై ఆచరించుటను భారంగానే భావించేవారు. ఎందుకనగా వారు ఫలానా దైవాదేశము నుండి ఏ విధముగా బయటపడాలని ఆలోచించేవారు. కొందరు ఏకంగా "దైవాదేశముల నుండి బయటపడు మార్గములు" అనే పేరుతో పుస్తకాలు కూడ వ్రాయడం జరిగినది. ఒకవేళ వారు ధర్మ శాసనంను భారంగా భావించనిచో వారు దానిని నుండి దూరముండవలెనని ఎందుకు ప్రయత్నించెదరు. వహాభిలు కొంత వరకు ధర్మ శాసనంపై ఆచరించుటకు ప్రయత్నించేవారు, కాని ఇతర ముస్లింలు ధర్మ శాసనం నుండి ఎలా బయటపడాలని ఎన్నో చిత్ర, విచిత్రమైన సాకులను అన్వేషించేవారు. ఉదా॥ ఒక పేరు గాంచిన చట్ట శాసనపు పుస్తకాలలో ఇలా వ్రాసి యున్నది. పండుగా నమాజ్ తరువాత ఖుర్భాని ఇవ్వడం సాంప్రదాయం. కాని ఒకవేళ ఎవరైన నమాజ్ కన్న ముందే ఖుర్భాని ఇవ్వదలచినచో, వారు తమ పట్టణానికి సమీపంలో గల ఒక గ్రామములో మేకను బలి ఇచ్చి, అక్కడి నుండి మాంసమును తెచ్చుకోవలెను. ఎందుకనగా పండుగ నమాజ్ పట్టణాలలో చేయబడుతుంది. కావున పట్టణములో నమాజ్ తరువాత ఖుర్భాని ఇవ్వాలని నిబంధన గలదు.

2) మరి కొందరు ఏకముగా ధర్మ శాసనంతో తనకు ఎలాంటి సంబంధము లేదని, మన ముఖ్య ఉద్దేశం కేవలం అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకోవడమేనని భావించసాగిరి. కావున దేవుని ప్రీతి పొందినచో ధర్మ శాసనంపై ఆచరించవలసిన అవసరం మనకు ఉండదు కదా? అనేది వారి ఆలోచన.

ప్రజలలో జనించిన ఇదొక భయంకరమైన వ్యాధి, సూఫీలుగా గుర్తింపు

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|
| **దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)*** | |

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక మునల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన మునల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|
| **దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)*** | |

పొందిన వారే ధార్మిక శాస్త్రంను అనుసరించడంను వీడినారు. మీరు ఎందుకు ధర్మ శాస్త్రమును అనుసరించడము లేదని సాధారణ ముస్లింలు వారిని ప్రశ్నించినచో మేము దైవ సామిప్యమును పొందినామని, అలాంటి స్థితిలో ధర్మ శాస్త్రమును అనుసరించవలసిన అవసరము మాకు లేదని సమాధానం ఇచ్చేవారు.

3). మూడవ అంశం ఏమిటనగా, కొందరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆచరణలన్నియు ధర్మ శాస్త్రముగానే భావించేవారు. అందుకే ఏ వ్యక్తిదైన పైజామా కనికాళుకు క్రింది వరకు ఉన్నచో వెంటనే మౌల్వీలు అతడు అవిశ్వాసుడనే ఫత్వాలు జారి చేసేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిలో గల ఈ దురాచారాలను కూడ దూరం చేస్తూ ఈ విధముగా తెల్పిరి: ప్రవక్త గారి జీవన శైలి ఎన్నో విభాగాలుగా విభజించ బడినది. అందులో ఒక భాగం ప్రవక్త గారు ఎల్లప్పుడు చేయుచు ఇతరులను కూడ వాటిని అనుసరించవలెనని ఆదేశించిన పనులు. వాటిని అనుసరించడం తప్పనిసరి. మరో భాగం ఏమిటనగా ప్రవక్త గారు అప్పుడప్పుడు కొన్ని పనులు చేయుచు, వాటిని కూడ అనుసరించమని ఇతరులకు హితోపదేశం చేయు పనులు. వాటిని సాంప్రదాయ కరమైన పనులందురు. మరో భాగం ఏమిటనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిన పనులను మీరు కూడ ఆచరించినచో భాగుండునని తెల్పినవి, వాటిని ఆచరించడం కూడ ఉత్తమమే. నాలుగవ రకం ఏమిటనగావారు సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన పనులను ఏ రకముగానైన ఆచరించిటకు అవకాశం కల్గినవి. ఐదవ రకము ఏమిటనగా, అన్న పానియాలకు సంబంధించిన ఆచరణలు, వాటిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం అరబ్ సాంప్రదాయము ప్రకారము అచరించినను, వాటిని ఆచరించమని ఇతరులకు సూచించనివి, ప్రోత్సహించనివి. ఆ ఆదేశాలలో ప్రతి దేశ ముస్లిం తమ దేశ సాంప్రదాయం ప్రకారం ఆచరించుటకు అనుమతి కల్గినవి.

4). కొందరి దృష్టిలో ధర్మ శాస్త్రము కేవలం దైవ గ్రంధముగానే గుర్తించబడి యున్నది. ఆ ధర్మ శాస్త్రముతో వారికి ఎలాంటి ఆసక్తి ఉండేది కాదు. చక్డాల్వి వర్గమునకు చెందిన వారు ఈ విధముగానే భావించుదురు. ఈ అంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి. ధర్మ శాస్త్రము రెండు భాగాలలో కలదు. 1) మొదటి భాగంలో ధర్మమునకు చెందిన అంశములు గలవు, అవి ధార్మిక, ప్రవర్తనలు, సామాజిక, రాజకీయ అంశాలకు సంబంధించిన విషయాలుగా పేర్కొనబడినాయి. 2). రెండవ భాగములో కొన్ని భాగాల విశ్లేషణలు, విజ్ఞాన అంశాలకు సంబంధించిన ఎన్నో విషయాలు గలవు. ఈ పనులను అల్లాహ్ తాలా ప్రవక్తల ద్వారా ఆచరించి చూపును. తద్వారా తన ప్రాణ కోటి అనుబంధము తన ప్రవక్తలతో పటిష్టము కావలెనని, ఫలితముగా ప్రజలకు ఆదర్శవంతులుగా నిలుచునని అల్లాహ్ ఆశించెను. కావున ధర్మ శాస్త్రములో ప్రవక్త విశ్లేషణలు కూగ భాగస్వామ్యమగును.

**ఆరాధనలో సంస్కరణ**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తొమ్మిదవ కార్యము ఆరాధనలను సంస్కరించడం. ఈ అంశంలో ప్రజలకు ఆరాధనలు కేవలం హృదయంనకు సంబంధించినవని, వాటికి శారీర కృత్యాలకు ఎలాంటి సంబంధము లేదనే ఆలోచనలు కల్గినాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆలోచనలను ఖండిస్తూ, ఆరాధనల బంధము ఆత్మతో ముడిబడి యున్నదని, ఆత్మ శరీరముతో అనుసంధానం చేయబడినదని, ఒకవేళ శరీరమును మనము ఇందుకై ఉపయోగించనిచో ఆరాధనల పట్ల హృదయంలో ఆసక్తి, భక్తి కలుగవని, అందుకే ఆరాధనలలో శారీర కృత్యాల అవసరము లేదని భావించడం సమంజసం కాదని, అలాంటి ఆలోచనలు సన్మార్గం నుండి మనషులను దారి మళ్ళించునని, అందుకే వాటిని కూడ ఆరాధనలలో భాగములుగానే గుర్తించాలని తెల్పిరి.

2). ప్రజలలు చేసే మరో తప్పిదము ఏమిటనగా, వారు నమాజ్‌లలో దుఆలు చేయడం మానివేసిరి, నమాజ్‌ను వారు ఒక ప్రయాణంగా భావించుచుండిరి. వారు ఆ ప్రయాణం నుండి బయటకు వచ్చిన పిదప చేతులు ఎత్తి దుఆ చేయడమే భావ్యమని భావించుచుండిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్‌లోనే దుఆలు చేయవలెనని, ఆ దుఆలను కూడ తమ మాతృభాషలోనే చేయవలెనని, అప్పుడే దుఆ చేయుటలో ఉత్తేజం కలుగునని తెల్పిరి.

3) మరి కొందరు కేవలం బాహ్యామైన నమాజ్‌లే అనగా కేవలం చేతిలో తస్బి మాలను పట్టుకొని కూర్చున్నచో చాలునని భావించ సాగిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బాహ్య ఆరాధనలు ఆధ్యాత్మిక పవిత్రతకు మూల కారణమగునని, అందువలనే వాటి ద్వారా హృదయ పవిత్రతను ఏర్పర్చుకొనుమని, అదే మానవుని ఆరాధన ముఖ్యోద్దేశమని హితోపదేశించిరి.

**ధర్మ శాస్త్రపు సంస్కరణ**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదవ కార్యము ధర్మ శాస్త్రపు సంస్కరణ. ధర్మ శాస్త్రములో పేరుకబోయిన అసత్య కథనాలను, అందులో గల విభేధాలను దూరం చేయుటకు వారు అలైహిస్సలాం ఎన్నో విలువైన మార్గదర్శకాలను సూచించిరి. అంతేగాకా ధర్మ శాస్త్రపు పునాది ఈ క్రింది అంశాలపై ఆధారపడి యుండునని కూడ తెల్పిరి:

1) పవిత్ర ఖుర్‌ఆన్, 2) ప్రవక్త గారి సాంప్రదాయము, 3) హదీసులు, పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త గారి సాంప్రధాయము మరియు వివేకమునకు విరుద్ధమైనవిగా ఉండనివి. 4) ధార్మిక అవగాహనలతో కూడిన అంశాలు, 5) పరిస్థితులకు అనుకూలమైన వివిధ అంశాలు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్వహించిన కార్యాలలో ఇది ఎంతో ఘనమైన కార్యము. ఎందుకనగా వారు ప్రవక్త సాంప్రదాయమును, హదీసులను వేరు వేరు చేసి ముస్లిం సమాజంపై ఎనలేని మేలు చేసిరి. అంతేగాకా వాటిని వర్ణించుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. సాంప్రదాయమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి, ఇతరులను కూడ ఆచరించమని ప్రోత్సహించిన కార్యములు, కాని వారు బోధించిన ఉపదేశముల కూర్పునే హదీసులుగా నామకరణం చేయడమైనది.

**మహిళలకు వారి హక్కులను చెల్లింపజేయుట**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి 11వ కార్యము మహిళలకు వారి హక్కులను చెల్లించుటకు తగిన ఏర్పాట్లు చేయుట. వారి అవతరణకు పూర్వం వరకు కనుమరుగైన మహిళల హక్కులను వారు స్థిరపర్చిరి. అవి ఈ విధముగా గలవు. 1) వారికి ఆస్థిలో భాగం ఇచ్చేవారు కాదు, 2) వారిని పరదాలకే పరిమితం చేసి ఇంట్లో నుండి బయటకు వెళ్ళనిచ్చేవారు కాదు. 3) విద్యను నేర్చుకునే అవకాశాలు లేకుండ చేసిరి. 4) వారితో సత్ప్రవర్తనతో మెలిగేవారు కాదు. 5) వివాహంలో వారి అనుమతిని తీసుకునేవారు కాదు. 6) విడాకుల సమయంలో కఠినత్వం ప్రదర్శించేవారు. 7) చివరికి వారిని మానవతా దృక్పథంతో కూడ చూసేవారు కాదు. వారు (అ) వీటి అన్నింటిలో సంస్కరణలు చేసి వారి హక్కులను వారికి చెల్లించునట్లుగా పటిష్టమైన చర్యలు తీసుకొనిరి.

**మానవ కర్మల సంస్కరణ**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 12వ కార్యము మానవ కర్మల సంస్కరణ. వాటిపైనే మానవుని మోక్షము ఆధారపడి యున్నది. క్రైస్తవులు పాపముల పరంపర యొక్క కథనమును ప్రచారము చేస్తూ, మానవునికి పాపములు వారసత్వంలో లభిస్తున్నందున ఏ మానవుడు కూడ ఆ పాపముల నుండి స్వయముగా విముక్తి పొందలేడని ప్రజలలో నమ్మకాన్ని పెంచుచుండిరి. అనగా వారు తమ దృష్టిలో మానవుని కర్మలు సంస్కరణ రహితమని భావించుకోసాగిరి. అందుకే ఆ సంస్కరణ రహిత కర్మలను సంస్కరణ యోగ్యముగా మార్చుటకు ఏసు క్రీస్తు చిందించిన రక్తముపై విశ్వాసం తీసుకరావలెననే ఒక క్రొత్త సిద్ధాంతమును కనుగొనిరి.

హైందవ ధార్మికులు మానవుని కర్మల సంస్కరణ అసాధ్యమని, అందుకు ఫలితముగా మానవుడు ఎన్నో జన్మలు ఎత్తి, అతడు చేసిన పాపములకు శిక్షను

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "<br>(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 18 SEP 2025, Issue No - 38

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అనుభవించ వలెననే నూతన విధానమును కనుగొనిరి.

యూదులు పూర్తిగా కర్మల సంస్కరణను వ్యతిరేకించుచుండిరి. వారి దృష్టిలో అవతార పురుషులు కూడ పాపములు చేయుదురు. చేసినారు. వారు ఎంతో ఆనందముతో ప్రవక్తల పాపములను లెక్కించెదరు. అలా ప్రవర్తించడం తప్పు అని కూడ భావించరు. వారి దృష్టిలో మోక్షమునకు మార్గము ఒక్కటే. అదేమిటనగా దైవమే స్వయముగా ఎవరో ఒకరిని తన ప్రియమైన వానిగా స్వీకరించి, అతనితోనే విముక్తిని అనుసంధానం చేయును. ఇలా యూదులు మోక్షమును ఒక దైవక్రియగా భావిస్తారు. అంతేగాకా వారు తమకు తాము ఇబ్రాహీం అలైహిస్సలాం సంతతికి మరియు మూసా అలైహిస్సలాం సమాజానికి చెందిన వారమని అందుకే తమకు మోక్షము లభించునని సంతృప్తితో ఉన్నారు. అంతేగాని వారు తమ కర్మల సంస్కరణ వలన మోక్షము పొందగలమని ఏనాడు భావించలేదు.

ముసల్మానులు కూడ దేవదూతలకు, ప్రవక్తలకు పాపములను అంటగట్టుచు యూదుల అడుగుజాడలలో నడస్తూ తమ లక్ష్యమును మరిచిపోసాగిరి. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులందరికి సిఫార్స్ చేయుదురు, అందరికి మోక్షము లభించుననే ఒక నూతన అభిమతాన్ని ప్రచారం చేసిరి. అన్నింటిని మించిన క్రోధమైన విషయమే మిటనగా ముసల్మానులు కేవలం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనే గాకా అనేక మంది సూఫీలను తమ సిఫార్స్ దారులుగా నియమించు కోసాగిరి. వారు కూడ మీరు చింతించ వలసిన అవసరం లేదు, మేమే స్వయముగా మిమ్ములను స్వర్గంనకు తీసుక వెళ్ళెదమని ముసల్మానులకు తెల్పసాగిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఈ తప్పుడు అభిమతాలను అన్నింటిని కూకటి వ్రేళ్లతో సహ పెకిలించి, వాటిని శాశ్వతంగా ఎండగట్టి, మోక్షము పొందుటకు గల రహస్యమును పవిత్ర ఖుర్ఆన్ ద్వారా చూపిరి. ఈ విధముగా వారు అలైహిస్సలాం మానవ కర్మల సంస్కరణలకు ఒక సంపూర్ణమైన, సమగ్రమైన మార్గమును చూపి మోక్షమునకు అర్హులను చేసిరి.

మరల వారు అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. మానవ స్వభావం పాపభరితమైనదనే విషయంను నమ్ముటలో వాస్తవానికి అన్ని జాతుల వారితో పొరపాటు జరిగినది. కొందరికి పాపములు వారసత్వంగా వస్తాయని విశ్వసించడం వలన, మరి కొందరికి పూర్వీకుల ఫలములు వారసులకు చేరుననే విశ్వాసం వలన, మరి కొందరికి మానవుడు బలహీనతలతో సృష్టించబడ్డాడని విశ్వసించడం వలన, మరి కొందరికి బ్రహ్మ రాతలు మారవనే విశ్వాసం వలన. సత్యమేమనగా, క్రమశిక్షణ వంటి అంశాల ప్రభావం వారసత్వముగా సంక్రమించినను మానవుడు ఎల్లప్పుడు సత్కార్యపు స్వభావంతో జన్మించును. మానవుని స్వభావం బలహీనతగా ఉన్నప్పటికి అతనిలో ఆకర్షణ శక్తి, సత్కార్యపు ఆకాంక్షను కూడ పుట్టించడం జరిగినది. మిగిలిన వాటికి త్రుప్పు పట్టే గుణం ఉన్నందున అవి పైపైకి వచ్చును. అందుకు ఉదా॥ ఏమిటనగా దుష్టులు కూగ సత్కార్యములు అధికముగా చేస్తుంటారు. ఒకవేళ ఒక వ్యక్తినిగూర్చి ఎవరైన అతడు అసత్యకోరుదని ప్రచారం చేసినచో అతడు ఒక రోజుకు ఎన్నో మార్లు అబద్దమాడినను, అంతకు రెట్టింపుగా నిజాన్ని పలుకును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: చెడులకు మూల కారణం మానవుని హృదయం నుండి పరిశుద్ధత కనుమరుగు కావడం. అంతేగాకా తన దృష్టిలో తానే స్వయముగా పడిపోవడం. మానవున్ని పదే పదే ధౌర్భాగ్యుడవని నిందించడం వలన మానవుడు చివరికి అలాగే మారిపోవును. ఏ బాలుడినైన పదే పదే నీవు అబద్ధము ఆడుచున్నావని నిందించినచో కొన్ని రోజుల తరువాత ఆ బాలుడు అబద్ధము పలకడం ప్రారంభించును. మానవుడు పావనమైన స్వభావంతోనే జన్మిస్తాడని వారు (అ) తెల్పిరి. చెడు కేవలం త్రుప్పు వంటిది. ఏ కనిజపు స్వభావంతో మానవుడు జన్మించునో ఆ స్వభావమే పావన దృక్పథం. వారిలో ధైర్యం చేకూర్చి, నిరాశను తరిమి వేయుటకు వారికి ఈ వాస్తవాన్ని తెలుపవలెను. వారిని వారి పావనమైన జీవిత లక్ష్యము వైపు దారి మళ్ళించుము. ఫలితముగా వారు స్వయముగా సత్కార్యముల వైపు ఆకర్షితు లగుదురు.

**ఇస్లాం మరియు ముస్లింల అభివృద్ధికి దిశా నిర్దేశం**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 13వ కార్యము ఇస్లాం మరియు ముస్లింల అభివృద్ధికి దిశా నిర్దేశం చేయడం. అవి ఈ విధముగా గలవు.

1) ఇస్లాం ప్రచారం చేయడం: ఎన్నో సంవత్సరాలుగా పడకేసిన ఇస్లాం ప్రచారమును మరల పునః ప్రారంభించిన ఘనత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకే దక్కినది. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వం ముస్లింలు ఇస్లాం ప్రచారమును పూర్తిగా మరచిపోయిరి. అప్పుడప్పుడు తమ చుట్టు ప్రక్కల వారికి కొందరు ఇస్లాంను గూర్చి తెలుపేవారు గాని, ఒక ప్రణాళిక బద్దముగా ఇస్లాం ప్రచారానికి తగిన ఏర్పాట్లు చేయాలనే ఆలోచనయే వారి మేధస్సులో జనించలేదు. అంతేగాకుండా క్రైస్తవ దేశాలలో ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం అసాధ్యమని భావించేవారు. కాని వారు అలైహిస్సలాం 1870 సమీపంలో ఈ కార్యము వైపు ఆసక్తి కనబర్చిరి. ఇందుకు ముందుగా ఉత్తరముల ద్వారా, ఆ తరువాత ప్రకటణల ద్వారా యూరప్ ప్రజలకు ఇస్లాంను స్వీకరించమని ఆహ్వాణం పంపిరి. అంతేగాకా ఇస్లాం ధర్మము ఉపకారము లో ఇతర ధర్మముల కన్న ఎంతో ఉన్నతమైనదని, ఒకవేళ ఈ విషయంలో ఏ మతానికి చెందిన వారికైన పోటీ పడ గల సామర్థ్యం ఉన్నచో వారు పోటికి రావచ్చునని కూడ సందేశం పంపిరి. వారి అలైహిస్సలాం ప్రయత్నముల వలనే అమెరికాకు చెందిన ప్రముఖ వ్యక్తి మిష్టర్ అలెగ్జాండర్ విబ్ ఇస్లాంను స్వీకరించి, మిష్నరీగా కూడ సేవలందించిరి. వారి అలైహిస్సలాం ని కలుసుకొనుటకు వారు భారతదేశమునకు కూడ వచ్చిరి. కాని మీరు మిర్జా గారిని కలుసుకొనుటకు వెళ్ళినచో ఇతర ముస్లింలు మిమ్ములను వ్యతిరేకించెదరని, మీ పనులకు సహాయం అందించరని వారికి కొన్ని కథలు చెప్పి అమెరికాకు తిరుగు ప్రయాణం చేయించిరి. వారు అమెరికాకు వెళ్ళిన తరువాత తన తప్పును తెలుసుకొని ఎన్నోసార్లు తాను చేసిన తప్పుకు పాశ్చాత్తాపం చెందుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి ఉత్తరాలు వ్రాసిరి. నేడు కూడ ప్రపంచములో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మిష్నరీలు మాత్రమే ఇస్లాం ప్రచారం చేయుచున్నారు. అన్నింటి కన్న ఆశ్చర్యకరమైన విషయము ఏమిటనగా, నేటికి 60 సంవత్సరాలైనను కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్ ఇస్లాం ప్రచారం చేయుచున్నది.

2) రెండవ అంశం ఏమిటనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జీహాద్ యొక్క వాస్తవ బోధనలను ప్రపంచానికి చాటి చెప్పిరి. కాని ప్రజలు మాత్రం ఆ బోధనలను అర్థం చేసుకోలేక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముస్లింలను జీహాద్ నుండి నిలువరిస్తున్నారని ప్రచారం చేసిరి. వాస్తవానికి వారు అలైహిస్సలాం ఎవరిని కూడ జీహాద్ చేయకూడదని అడ్డుకోలేదు. కాని ముస్లింలు చేయవలసిన వాస్తవమైన జీహాద్‌ను మరిచిపోయారని ప్రకటించారు. కాని ప్రజలు మాత్రం ఖడ్గంతో చేయు యుద్ధమునే అసలైన జీహాద్ అని భావించసాగిరి.

ఒకవేళ ముస్లింలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసి చూపిన ఈ జీహాద్ వాస్తవాన్ని తెలుసుకున్నచో నేడు ముస్లింలకు ఈ చెడు రోజులను చూడవలసి వచ్చేది కాదు. మానవుడు సత్కార్యముల కొరకు, దైవభక్తి కొరకు చేయు ప్రతి ఒక్క పని జీహాదే అనబడుతుంది. ఈ జీహాద్ ఖడ్గంతో చేయవచ్చును, కర్మల సంస్కరణల వలన చేయవచ్చును, ఇస్లాం ప్రచారం ద్వారా చేయవచ్చును, ధనము ద్వార కూడ చేయవచ్చును. మొత్తానికి అనేక మార్గాల ద్వారా వివిధ రకాల జీహాద్ చేయవచ్చును. ఒకవేళ వారు ఈ భావాన్ని అర్థం చేసుకున్నచో ఇస్లాం బాహ్యంగా విజయము సాధించుచున్న ఆ వేళలో జీహాద్‌ను అడ్డుకుంటున్నారనే ఆలోచనయే వారికి వచ్చేది కాదు. పైగా వారు కేవలం ఒక రకమైన జీహాద్ మాత్రమే రద్దు చేయబడినదని, మరో నూతనమైన జీహాద్ నేటి నుండి ప్రారంభమైనదని, ఆ నూతన జీహాద్ ఇస్లాం ప్రచారమేనని భావించినచో నేడు కేవలం ముస్లిం దేశాలలో ఉన్న ఇతర మతస్థులు ఇస్లాంను స్వీకరించేదమే గాకుండా

(8వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz